19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

శనివారం 1 నవంబరు 2025 | పేజీలు 8

# ప్రతి రైతును ఆదుకుంటాం

## సజ్జ, మొక్కజొన్న, పత్తి, వేరుశనగ, మిరప, వరి, పెసర, పొగాకుకు తీవ్ర దెబ్బ

## పంట నష్ట అంచనాల సేకరణలో అధికారులు

## దెబ్బతిన్న సజ్జ పంటను పరిశీలించిన మంత్రి డాక్టర్ స్వామి



మద్రిపూడి, మేజర్‌న్యూస్: మొంథా తుపాను కారణంగా పంట దెబ్బతిని నష్టపోయిన రైతులను ఆదుకుంటామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు. శుక్రవారం ఉదయం మద్రిపూడి మండల పరిధిలోని అంకేపల్లి, రాజుపాలెం గ్రామాల్లో దెబ్బతిన్న సజ్జ పంటను పరిశీలించి, అధికారులు, రైతుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో ఎన్నడూ లేని విధంగా తుపానుతో విపరీతంగా వర్షాలు కురవడంతో జిల్లాలో సాగు చేసిన 2,300 హెక్టార్లలోని సజ్జ, మొక్కజొన్న, పత్తి, వేరుశనగ, మిరప, వరి, పెసర, పొగాకు పంటలకి నష్టం వాటిల్లిందని తెలిపారు. నష్టపోయిన రైతుల వివరాలను సమగ్రంగా సేకరించి ఆదుకోవటం జరుగుతుందన్నారు. తుఫాన్ మిగతా 6లో





# ముంపు ప్రాంతాల్లో ఇబ్బందుల్లేకుండా చూడాలి

## వరద నీటిని త్వరగా క్లియర్ చేయాలి - ప్రజలు ఎలాంటి ఇబ్బంది పడకుండా చూడాలి

## కొత్తపట్నం, ఎన్జీపాడులో ముంపు ప్రాంతాలను సందర్శించిన కలెక్టర్ పి.రాజాబాబు

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మొంథా తుపాను కారణంగా ముంపునకు గురైన ప్రాంతాలలో వర్షం నీటిని త్వరగా క్లియర్ చేసేలా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణతో కలిసి కొత్తపట్నం, నాగులుప్పలపాడు మండలంలో పర్యటించి ముంపుకు గురైన ప్రాంతాలను పరిశీలించారు. తొలుత జిల్లా కలెక్టర్ కొత్తపట్నం రోడ్డులోని టిడ్కో ఇళ్ళ సమీపంలో మొంథా తుపాను కారణంగా ముంపుకు గురై ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం అల్లూరు జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద, అల్లూరు – ఆలూరు రోడ్డులో నిర్మాణంలో వున్నా బ్రిడ్జి నిర్మాణాన్ని, అల్లూరులోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద, బహింగ్ కెనాల్ బ్రిడ్జి వద్ద ముంపుకు గురైన ప్రాంతాలను పరిశీలించి అధికారుల నుండి వివరాలను అడిగితెలుసుకున్నారు. ముంపు ప్రాంతాల్లో నిలిచిపోయిన వర్షం నీటిని బయటకు పంపేలా అవసరమైన చర్యలను మిగతా 6లో



# మాటతప్పని 'జనార్ధన్'

## పోతురాజుకాలువ కట్టపై ఆక్రమణలు తొలగించబోమని స్పష్టం

## గత ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నామని వెల్లడి

## ఎమ్మెల్యే ప్రకటన పట్ల కట్టమీద నివాసితుల్లో ఆనందం

"గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పోతురాజుకాలువ కట్టపై ఉన్న ఆక్రమణలలో ఒక్క ఇంటిని కూడా తొలగించబోము. ఎన్నికలలో చెప్పిన మాట మీద నిలబడి ఉన్నాము. కాలువ ఆక్రమణలో ఎక్కడైనా మేజర్ పార్ట్ ఉంటే వాటిని మాత్రమే తీస్తాం. వారికి ప్రత్యామ్నాయం చూపిస్తాం. మేము అధికారంలోకి వస్తే పోతురాజుకాలువ మీద ఉండే ఇల్లు తొలగిస్తామని గతంలో వైసిపి వాళ్ళు మా మీద దుష్ప్రచారం చేశారు. కలువ మీద ఉన్న ఇళ్లతో ఎలాంటి నష్టం లేదు. అక్కడ ఇల్లు కట్టుకున్న వారంతా పేదలు, మేం పేదల జోలికి పోము. కాలువలోనే కావాల్సినంత స్థలం ఉంది. ఆ స్థలాన్ని సక్రమంగా ఉపయోగించుకొని ఆధునీకరణ పనులు చేపడితే సరిపోతుంది. ఒంగోలుకి వరద ముప్పు సమస్య నుంచి పరిష్కారం దొరుకుతుంది"

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఇవీ పోతురాజు కాలువ కట్టమీద ఉన్న ఇళ్ల అక్రమణులకు సంబంధించి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చేసిన కీలకమైన వ్యాఖ్యలు. కాలువ కట్టమీద ఉన్న ఆక్రమణలను తొలగించబోమని గత ఎన్నికల్లో ఆయన హామీ ఇచ్చారు. ఆ హామీకి కట్టుబడి ఉన్నామని గురువారం మరోసారి స్పష్టంగా విలేకరుల సమావేశంలో చెప్పారు. ఎమ్మెల్యే ప్రకటన పట్ల పోతురాజు కాల్వ పరివాహ ప్రాంతం కాలువ కట్టపై నివాసం ఉండే ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతుంది. ఎమ్మెల్యే జనార్ధన్ ఎన్నికల్లో చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నామని చెప్పడాన్ని అక్కడ ప్రజలు స్వాగతిస్తున్నారు. పోతురాజు కాలువ ఆధునీకరణ పనులకు ఆక్రమణలే అడ్డంకి అని, వాటిని తొలగించాలని ఎప్పటినుంచో జరుగుతున్న ప్రచారానికి ఎమ్మెల్యే ప్రకటన ఫుల్ స్టాప్ పెట్టినట్టయ్యింది. ఎమ్మెల్యే చేసిన మిగతా 6లో



# రాజకీయ లబ్ధికోసం అడ్డగోలు ఆరోపణలు

## విపత్తు సమయంలో జగన్ వ్యాఖ్యలు అర్థరహితం

## ప్యాలెస్‌లో కూర్చొని మాట్లాడితే ప్రజలు నమ్మరు

## సీఎంగా ఉన్నప్పుడు పొలంలో అడుగుపెట్టని జగన్

## ద్రోణాదులలో రైతులతో ఎమ్మెల్యే ఏలూరి మాటామంతి

## మార్టూరులో పునరావాస బాధితులకు సరుకులు పంపిణీ

పర్చూరు, మేజర్‌న్యూస్: మొంథా తుపాను నేపథ్యంలో వరదలు, గాలివానలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్న సమయంలో రాజకీయ ప్రయోజనాల కోసం వైఎస్సార్‌సిపి అధినేత వైఎస్ జగన్ చేస్తున్న విమర్శలు పూర్తిగా అర్థరహితమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తీవ్రంగా స్పందించారు. ప్రజలు బాధపడుతున్న వేళ విమర్శల పేరుతో అడ్డగోలుగా వ్యాఖ్యలు చేయడం బాధ్యతా రాహిత్యమని మండిపడ్డారు. సీఎంగా ఉన్నప్పుడు జగన్ ఒక్కసారైనా పొలంలోకి అడుగుపెట్టలేదు. ప్రజల దుస్థితి తెలియని వారు ఇప్పుడు ప్యాలెస్‌లో కూర్చొని సానుభూతి ప్రసంగాలు చేస్తే ఎవ్వరూ నమ్మరని ఏలూరి ఎద్దేవా చేశారు. తుపాను వరదలతో నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని ఏలూరి భరోసా ఇచ్చారు. అధికార యంత్రాంగం ద్వారా నష్టాల అంచనాలను వేగంగా పూర్తి చేసి, సహాయ చర్యలు ప్రారంభించేలా ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. దెబ్బతిన్న రోడ్ల పునర్నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వెంటనే మరమ్మతులు చేపట్టాలని మిగతా 6లో

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

## నివాళులర్పించిన కలెక్టర్ పి.రాజాబాబు, జెసి గోపాలకృష్ణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: భారత దేశపు ఉక్కుమనిషి, దేశాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చి, జాతీయ ఐక్యతకు పునాది వేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఒంగోలు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చినఓబులేసు, సెట్నల్ సిఈఓ శ్రీమన్నారాయణ, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చేనేత కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: మొంతా తుఫాన్ కారణంగా నష్ట పోయిన చేనేత కార్మికులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి పట్టేం శ్రీనివాసరావు కూటమి ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పనిలేక చేనేత కార్మికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటు తుఫాను కారణంగా మగ్గం పైఉన్న నూలు, వస్త్రాలు తడిసి పాడైపోయి నష్టము వాటిల్లినవి. కావున అధికారులు పరిశీలించి వెంటనే సహాయక చర్యలు తీసుకొనుటకు ప్రభుత్వం ఆదేశాలు ఇవాలని కోరారు. గతములో రావసిన సంక్షేమపథకాల బకాయిలను, ప్రభుత్వం ప్రకటించిన నేతన్న నేస్తం 25వేలు రూపాయలను వెంటనే విడుదల చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరారు.




## ఏసోబు మాస్టారుకు ఘన వీడ్కోలు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పల్లెకోన ఎంపీపీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి ఉద్యోగ విరమణ చేయు చున్న ఏసోబు మాస్టారును పాఠశాల ఉపాధ్యాయులు వై పిచ్చయ్య మరియు విద్యార్థులు ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమంలో పడమట వెంకటేశ్వర రావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులు మండల విద్యాశాఖ అధికారి నీలం దేవరాజ్,మాచర్ల రాంబాబు పడవల కిషోర్ వివిధ సంఘ బాధ్యులు మరియు కాంప్లెక్స్ లోని ప్రధానోపాధ్యాయులు పట్టు వస్త్రలతో సత్కరించి మరియు జ్ఞాపికను బహుకరించారు.ఈ సమావేశం మనకు గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ సభ్యులు దున్న తిరుపతి బాబు హాజరై మాస్టారు సన్మానించి వారి యొక్క సేవలను కొనియాడారు.వారి కుమారులు అశోక్ విల్సన్,వారి కుమార్తె లు తండ్రిని ఘనంగా సన్మానించారు.



## తోటవెంగన్నపాలెం రోడ్డుకు మరమ్మతులు

తాళ్ళూరు మేజర్‌న్యూస్: మండలంలోని దోసకాయలపాడు పంచాయతీ లో దోసకాయలపాడు గ్రామం నుండి తోట వెంగ న్నపాలెం గ్రామానికి వెళ్లే రోడ్డు తుఫాన్ తాకిడికి గురై రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగిన నేపథ్యంలో. మండల అభివృద్ధి అధికారి పి . అజిత రాకపోకల దారిని పరిశీలించి కోతక గురైన ప్రాంతాన్ని స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి సత్యం యువ నాయకుడు గంట రామకృష్ణ ఆధ్వర్యంలో రోడ్డుకు మట్టి వేయించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశారు.



## రోటరీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ వర్ధంతి

అద్దంకి మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యం లో ఉక్కు మహిళగా పేరొందిన భారత మొదటి మహిళా ప్రధానమంత్రి, ఇందిరా గాంధీ 41 వ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఇందిరా నగర్ లోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రోటరీ కార్యదర్శి అళహరి హరిప్రసాద్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ దేశానికి ప్రధాన మంత్రిగా పేదరిక నిర్మూలన, బ్యాంకుల జాతీయ కరణ, భూసంస్కరణలు వంటి వినూత్న పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు ఎంతో సేవచేసారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ మాజీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, సందిరెడ్డి శ్రీనివాసరావు, తమ్మన శ్రీనివాసరావు, షేక్ మహమ్మద్ రఫీ, డాక్టర్ ఖాజావలి, అంజాద్ భాషా, లక్ష్మీ రెడ్డి, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన మంత్రి అనగాని





రేపల్లె, మేజర్‌న్యూస్: నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు ఆర్థిక ఇబ్బందులతో ప్రాణాలు పోగొట్టుకోకూడదని దృఢ సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎం సహాయనిధి చెక్కులను త్వరితగతిన మంజూరు చేయించి పేదల పాలిట దైవంగా మారారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలోఅనారోగ్యంతో బాధపడు తున్న 48 మంది లబ్దిదారులకు మంజూరైన 82 లక్షల 62 వేల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ రాష్ట్రంలో పేద, మధ్య తరగతి ప్రజలెవరూ వైద్య ఖర్చుల నిమిత్తం అప్పుల పాలు కాకుండా ఉండాలనే సంకల్పంతో ముఖ్య మంత్రివర్యులు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ముఖ్య మంత్రి సహాయనిధికి దరఖా స్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ సకాలంలో సీఎంఆ ర్ఎఫ్ చెక్కులు, అత్యవసర వైద్యం నిమిత్తం ఎల్వోసీ లు అందజేస్తూ కూటమి ప్రభుత్వం అండగా నిలు స్తోంది అన్నారు. ఈ 15 నెలల సుపరిపాలనలో ఒక్క రేపల్లె నియోజకవర్గంలోనే అనారోగ్యంతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు రూ.20 కోట్ల రూపాయల మేర సీఎంఆర్ఎఫ్ చెక్కు లను ఎల్వోసీ పత్రాలను అందించిన ఘనత సంక్షేమ సారథి సీఎం చంద్రబాబు s సాధ్యమైందని తెలి పారు. ముఖ్యమంత్రి సహాయనిధి పేదల ఆరోగ్య పెన్నిధిగా మారిందని అనడంలో సందేహంలేదన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు రేషన్ పంపిణీ





రేపల్లె, మేజర్‌న్యూస్: వరద బాధితులను అన్ని విధాల ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ తెలిపారు. శుక్రవారం పెనుమూడి పంచాయతీ పరిధిలో గల పల్లిపాలెం వరద ముంపకు గురవుతుండటంతో అక్కడ ప్రజలను పునరావాస కేంద్రానికి తరలించి వారికి కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేసి అనంతరం రేషన్ అందజేశారు ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ ముంపుకు గురైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎవరు అధైర్య పడవద్దని తెలిపారు.ఆర్ డి ఓ రామలక్ష్మి మాట్లాడుతూ కృష్ణా నదికి వరద ప్రవాహం అధికంగా వస్తుందని అధికారులు సూచనల మేరకు పునరావాస కేంద్రాలలో నివాసం ఉండాలని తెలిపారు. వారకి కావలసిన ఆహారం వైద్యం వసతులను నిత్యం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కృష్ణా పశ్చిమ డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధరరావు, తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు,ఎం డి ఓ రవిబాబు,ఆర్. ఐ రాం బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

కర్లపాలెం, మేజర్ న్యూస్.కర్లపాలెం మండలం కొత్తందాయపాలెం గ్రామంలో తుపాను బాధితులకు నిత్యావసర వస్తువులను ఆర్ డి ఓ గ్లోరియా చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా తుపాను బాధితులకు నిత్యావసర వస్తువులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ షాకిర్ పాషా,ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు, వి ఆర్ ఓ శివనాగేశ్వర రావు,కార్యాదర్శి మురళీకృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ అట్ల వెంకటేశ్వరమ్మ అయ్యపురెడ్డి తదితరులు పాల్గొన్నారు



## శాఖా గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన గ్రంథాలయ సంస్థ కార్యదర్శి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్.ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలంలో గురువారం శాఖా గ్రంథాలయాని ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి జి. వెంకట శివారెడ్డి సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు, అనంతరం గ్రంథపాలకుడు జి. రామాంజి నాయక్, ప్రముఖ రచయిత, శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గొట్టిముక్కుల నాసరయ్య జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శిని ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో పల్లె దేవ ప్రసన్న కుమార్, మాగులూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం

మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల లో మాజీ ఉప ప్రధాని, ఉక్కు మనిషిగా కీర్తి ఘడించిన సర్దార్వల్లభాయ్ పటేల్, 150 వ జయంతి, జాతీయ సమైక్యత దినోత్సవమును ఘనంగా నిర్వహించారు. కలశాల ఎన్. ఎస్. ఎస్, ఎన్. సి. సి యూనిట్ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు మరియు కళాశాల సాంకేతిక సలహాదారు డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వారు ఎన్ఎస్ఎస్ మరియు ఎన్ సి సి వాలంటీర్లు తో కలిసి సమైక్యత ప్రతిజ్ఞ చేశారు మరియు సమైక్యత ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఆదిమూలపు సురేష్ తమ సందేశంలో స్వతంత్ర భారత తొలి హెూంమంత్రిగా దేశాన్ని ఐక్యం చేసి మనలో సమైక్య స్ఫూర్తిని నింపిన ఉక్కు మనిషి శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుని దేశ సేవను కొనియాడారు.కార్యదర్శి ఆదిమూలపు విశాల్ జాతీయ సమైక్యత దినోత్సవము శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, అడ్మిషన్ డైరెక్టర్ డాక్టర్ డానియల్,వివిధ విభాగాధిపతులు, ఎన్ ఎస్ ఎస్ పి ఓ సురేష్ కుమార్, ఎన్సిసి ఏవో కెప్టెన్ . అనిల్,అధ్యాపక అధ్యపకేతర సిబ్బందితో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల పరిషత్‌లోనే ఆధార్ సెంటర్

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం లో 20 గ్రామ పంచాయతీ లలో 4 ఆధార్ సెంటర్ల యాజలి,గణపవరం, పాతనదయపాలెం, సమ్మెటవారిపాలెం గ్రామాలలో ఉండగా సచివాలయం సిబ్బంది మారడంతో 3 లాగిన్ అవ్వడం లేదని ఒక్క సమ్మెటవారిపాలెం పంచాయతీలో మాత్రమే పనిచేస్తున్నట్లు ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు తెలిపారు. విద్యార్థులకు ఆధార్ అప్డేట్‌లు ఉన్నందున మండల పరిషత్ కార్యాలయంలో ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు దీనిని ముఖ్యంగా 10 వ తరగతి విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు.



## నేడు అద్దంకిలో పర్యటించనున్న మంత్రి గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శనివారం అద్దంకి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించనున్నారు. ఉదయం 09:30 గం.లకు పేదలసేవలో కార్యక్రమంలో భాగంగా చక్రాయపాలెంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని కార్యాలయ ప్రతినిధి తెలిపారు. అనంతరం అదే గ్రామంలో జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా సెకిళ్ళు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఉదయం 11:00 గం.లకు కుంకుబాడు, మోదేపల్లి, కొటికలపూడి గ్రామాలలో మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటపొలాలు, దెబ్బతిన్న వంతెనలను పరిశీలించేందుకు ఆయా గ్రామాల్లో పర్యటిస్తారని కార్యాలయ ప్రతినిధి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.



## కార్మిక హక్కుల సాధనే ఏఐటియుసి లక్ష్యం

కనిగిరి,మేజర్‌న్యూస్:పట్టణంలోని దర్శి చెంచయ్య భవనం వద్ద శుక్రవారం ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రవీంద్రబాబు, మండల కార్యదర్శి జిపి రామారావు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి పందిటి మోహన్, రైతు సంఘం నాయకులు గుజ్జులు బాల్రెడ్డి, ఏఐటీయూసీ నాయకులు ఖాసిం పీరా, మున్సిపల్ యూనియన్ నాయకులు కోటయ్య, అశోక్, కిరణ్, శేఖర్, మధు, మస్తాన్, తాజుద్దీన్, ఐజాక్, రత్తయ్య, రవి, ఖాదర్‌వలీ, శామ్యూల్, యేసయ్య, శేషయ్య, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా సుబ్బారావు, ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్ మెంబర్ మాచపల్లి పూర్ణచంద్రరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ బషీర, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా వాకా సుబ్బారెడ్డి గృహప్రవేశ వేడుకలు



పొదిలి, మేజర్‌న్యూస్: వాకా సుబ్బారెడ్డి, సుశీలలు స్థానిక విశ్వనాథపురంలో నూతనంగా నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమం శుక్రవారం కన్నుల పండుగ జరిగింది. ఈ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఏపీ ఆర్ గ్రూప్స్ అధినేత ఆవుల కృష్ణారెడ్డి, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీనగర పంచాయతీ అధ్యక్షులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఉడుముల పిచ్చిరెడ్డి, జిల్లా కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, ప్రముఖ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జి శ్రీనివాసులు, మాజీ శివాలయం చైర్మన్ యక్కలి శేషగిరిరావు, వైసిపి మాజీ కన్వీనర్ రాచమర్ల వెంకట రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

### – 1కె రన్‌లో పోలీస్ సిబ్బంది



పెద్దదోర్నాల,మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య సమర యోధుడు, దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై వి.మహేష్ ఆధ్వర్యంలో వారి సిబ్బందితో దోర్నాలలోని కర్నూలు - గుంటూరు జాతీయ రహదారిపై 1కె రన్నింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సైలు పోలు రాజు, కృష్ణ మూర్తి, రైటర్ మోహన్, కానిస్టేబులు నాగ శ్రీను, నాగేశ్వరావు, రియాజ్, రత్తయ్య, హరినాథ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్‌పటేల్ సేవలు మరువలేనివి



పొదిలి, మేజర్‌న్యూస్: సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు మరువలేనివని జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లం కొండ విజయలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక విశ్వనాథ పురంలో రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాగులూరి రామయ్య, బిజెపి పొదిలి మండల అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి, బిజెపి జిల్లా కిసాన్ మోర్చా నాయకులు చంద్రశేఖర్, మాకినేని ప్రతాప్ సింహ, పువ్వాడ నారాయణ స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తదుపరి బిజెపి నాయకులు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

### ఐక్యతా దినోత్సవం సందర్భంగా పుల్లలచెరువులో ర్యాలీ



పుల్లలచెరువు మేజర్‌న్యూస్: దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఐక్యత దినోత్సవంను పుల్లలచెరువు ఎస్సై సంపత్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సంపత్ కుమార్ సిబ్బందితో కలిసి గ్రామంలోని ప్రధాన వీధుల్లో తిరుగుతూ ప్రజల మధ్య ఐక్యత ర్యాలీ నిర్వహించారు. "ఐక్యతే శక్తి – సమైక్యతే భారత ఆత్మ" వంటి నినాదాలతో గ్రామ ప్రజల్లో అవగాహన కల్పించారు. తరువాత జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్ర మంలో గ్రామ పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుపై సిబ్బందికి శిక్షణ తరగతులు




బాపట్ల మేజర్ న్యూస్: ఖరీఫ్ సీజన్ 2025 – 2026 ధాన్యం కొనుగోలు పై సిబ్బందికి శుక్రవారం శిక్షణ తరగతులు డిసిఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు లోకేష్ నాదెండ్ల మనోహర్ అనగానే సత్యప్రసాద్ స్థానిక ఎమ్మెల్యే నరేంద్ర వర్మరాజు పర్యవేక్షణలో ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం సమగ్ర చర్యలు చేపట్టిందని తెలిపారు. రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని మధ్యవర్తులు లేకుండా ప్రతి రైతుకు కనీస మద్దతు ధర హామీగా లభిస్తుందన్నారు. ధాన్యం విక్రయించిన వెంటనే 48 గంటల్లో రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి నేరుగా సొమ్ము జమ అవడం జరుగుతుందని తెలిపారు. రైతు సేవ కేంద్రాల ద్వారా మోసాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకతతో వ్యవసాయం కొనసాగుతుందని రైతులందరూ సహకరించాలని వడ్రాణం హరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గ్లోరియ ఏఎం నాగమల్లేశ్వరి డిఎస్ఓ జమీర్ భాష జీడిసిఎంఎస్ మేనేజర్ హరిగోపాలం డీసీఎంఎస్ ఆర్ బి కే సిబ్బంది పాల్గొన్నారు.

## ఏక్తా దివస్ పురస్కరించుకొని ర్యాలీ మానవహారం



సంతమాగులూరు మేజర్‌న్యూస్: దేశ మాజీ ఉప ప్రధాని ఉక్కు మనిషిగా పేరు పొందిన భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం పురస్కరించుకొని స్థానిక సంతమాగులూరు పోలీస్ స్టేషన్లో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులను సీఐ వెంకటరావు ఎస్సై పట్టాభి రామయ్య నివాళులర్పించారు. ఉక్కు మనిషిగా పేరు గాంచి దేశ సమైక్యతను చాట డం లో సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు నిరుపమానమని ఆయన సేవలను వారు కొనియాడారు. అనంతరం పుట్ట వారి పాలెం అడ్డరోడ్డు నుండి టోల్ ప్లాజా వరకు పరుగు పందెం నిర్వహించి మానవహారంగా ఏర్పడి సమైక్యతను చాటారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటరావు ఎస్సై పట్టాభి రామయ్య పోలీస్ సిబ్బంది టోల్ ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.

## 3న ఓఎంసి కౌన్సిల్ అత్యవసర సమావేశం

ఒంగోలు కార్పొరేషన్, మేజర్ న్యూస్: ఒంగోలు నగరపాలక సంస్థ కౌన్సిల్ అత్యవసర సమావేశం ఈనెల 3వ తేదీన మధ్యాహ్నం 3.30 గంటలకు కార్పొరేషన్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో జరుగుతోందని మేయర్ గంగాడ సుజాత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 28న జరగాల్సిన అత్యవసర సమావేశం తుఫాను కారణంగా వాయిదా పడిందని గుర్తు చేశారు. మూడవ తేదీ జరిగే సమావేశానికి సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

## తుపాను బాధితులకు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆదరణ



కనిగిరి, మేజర్‌న్యూస్:తుఫాన్ కారణంగా తీవ్ర నష్టం వాటిల్లిన ఒంగోలు నేతాజీ కాలనీ వాసులకు శుక్రవారం గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు వెళ్లి బాధిత కుటుంబాలకు త్రాగునీరు,భోజనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సహజ విపత్తు మనందరికీ పరీక్షల సమయమని బాధితుల పట్ల సహానుభూతితో సహకారం అందించడం ప్రతి పౌరుడి కర్తవ్యమని అన్నారు. ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారా ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగలేదని ఈ సందర్భంగా ప్రభుత్వానికి, ప్రభుత్వ యంత్రాంగానికి ధన్యవాదములు తెలిపారు. పిల్లలను,నీటి కుంటలు దగ్గరకు పోనికుండా చూడాలని, అరుబయటకు ఒంటరిగా పంపొద్దని సూచనలు చేశారు. గుడ్ హెల్ప్ ఫౌండేషన్,షారోను ప్రార్ధన మందిరం పాస్టర్ రాయని వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమం బాధితులకు ఊరటను కలిగించింది.

## 2న ఉచిత కంటి వైద్య శిబిరం

### అశ్విని హాస్పిటల్‌లో నేత్ర నిపుణుల సేవలు

పామూరు, మేజర్‌న్యూస్: కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి పామూరులో బంగారు అవకాశం లభిస్తుంది. పట్టణంలోని అశ్విని హాస్పిటల్‌లో 2న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు అశ్విని హాస్పిటల్ డాక్టర్ గద్దె ఏడుకొండలు తెలిపారు. ఈ శిబిరంలో నెల్లూరుకు చెందిన మాడరన్ ఐ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ వి. సుభాషిణి, డాక్టర్ ఎ. భరత్ పాల్గొని ప్రజలకు విశిష్ట వైద్య సేవలు అందించనున్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటవరకు శిబిరం కొనసాగుతుందన్నారు. కంటి చికిత్స చేయించుకోవాలనుకునే వారు ముందుగానే పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వైద్యులు సూచించారు.

## సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి




కనిగిరి, మేజర్‌న్యూస్:పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో సిఐటియు మండల కమిటీ సమావేశం శుక్రవారం పట్టణ కన్వీనర్ నరేంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పీసీ కేశవరావు మాట్లాడుతూ ఐక్య పోరాటాల ద్వారా కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. అంగన్వాడి, ఆశ, మున్సిపల్, ఆర్టీసీ, హెల్త్, ముఠా తదితర రంగాలలో పలు పోరాటాలను నిర్వహించి సమస్యలు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు. సిఐటియు జిల్లా 13వ మహాసభలు నవంబర్ 8, 9 తేదీలలో దర్శిలో జరుగుతాయని జయప్రదం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు సిహెచ్ ప్రసాద్, దేవదానం,రజిని ఏడుకొండలు, గురవయ్య, అడివయ్య, చార్లెష్, కొండయ్య,రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, మల్లేశ్వరి, ప్రమీల, వేణుగోపాల్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తాళ్లూరు వాసి మృతి



తాళ్ళూరు మేజర్‌న్యూస్: ఒంగోలు త్రొవగుంట మధ్యలో బృందావన కళ్యానమండపం ఎదురు గుంటూరురోడ్ బైపాస్ వద్ద జరిగినా రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తాళ్లూరు మండలం తాళ్లూరు గ్రామానికి చెందిన కర్నాటి వెంకట సుబ్బారెడ్డి తండ్రి సుబ్బారెడ్డిని చెన్నై నుంది విజయవాడ వెళుతున్న కారు అతివేగంగా వచ్చి ఢీ కొట్టడం వలన వెంకట సుబ్బారెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

సూర్య
www.suryaa.com



# రైతు సంక్షేమమే కూటమి ధ్యేయం: ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మండలంలోని చాకిరాల గ్రామంలో 25 శాతం సబ్సిడీపై ప్రభుత్వం సరఫరా చేసిన శనగ విత్తనాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా అన్నదాత సుఖీభవ క్రింద ఏడాదికి రైతులకు 20 వేలు వంతున ఇస్తున్నట్లు తెలిపారు. తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. రబీ సీజన్లో కనిగిరి నియోజకవర్గం కనిగిరి, వెలిగండ్ల, పామూరు, పీసి పల్లి మండలాలకు 25శాతం సబ్సిడీతో శనగలు 195 మంది రైతులకు 260 క్వింటాలు శనగలు అందజేశారు. రబీ 2025-26 సీజన్‌కు కనిగిరి 1025 క్వింటాలు, పామూరు 565క్వింటాలు, వెలిగండ్ల 547 క్వింటాలు, పిసిపల్లి 184 క్వింటాలు, సి.ఎస్.పురం మండ లానికి 86 క్వింటాలు వంతున శనగ విత్తనాలు కేటా



యించడం జరిగిందని ఏడీఏ షేక్ జైనులాబ్దిన్ తెలిపారు 1కిలో పూర్తి ధర 78 కాగా సబ్సిడీ 19.50 పోను 58.50 వంతున శనగ విత్తనాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ అర విండ్, మండల పార్టీ అధ్యక్షులు కొండ కృష్ణారెడ్డి, టీడీపి నాయకులు కుందురు తిరుపతిరెడ్డి, నంబుల వెంకటే శ్వర్లు, పిచ్చాల శ్రీనివాసులు రెడ్డి రైతులు పాల్గొన్నారు.



## తుపాను బాధితులకు అండగా ఎమ్మెల్యే

కనిగిరి, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు అండగా కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ముందుకు వచ్చారు. మున్సిపాలిటీ పరిధిలోని శంఖవరంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న బాధితులకు ఆయన నిత్యావసర సరుకులు, రూ. 3వేలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జయలక్ష్మి, మున్సిపల్ అధికారులు, ఏఎంసీ ఛైర్మన్ రమా శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ టౌన్ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, మండల పార్టీ అధ్యక్షులు కొండ కృష్ణారెడ్డి, పట్టణ యువత అధ్యక్షులు అచ్చాల రవి, టీడీపి నాయకులు ఏనుగు శీను,పెన్నా వెంకటేశ్వర్లు, మాజీ కో ఆప్షన్ షరీఫ్, సెల్ మధు బాబు, ములే శ్రీను, ముత్తుముల రమణారెడ్డి, ఖాసీం, టెండూల్కర్, నవీన్, ఉండేల శ్రీను, పొమ్ము, పాతూరు నాగ, మిన్ను, నంబుల వెంకటేశ్వర్లు, కాసుల శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడికి మేలు చేయటమే కూటమి లక్ష్యం: ఎమ్మెల్యే వేగేశన

**సూర్య ప్రతినిధి బాపట్ల**

బాపట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గంలో అర్హులైన 84 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సం క్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి రూ. 46,01,179/- విలువ గల చెక్కులను లబ్ధిదారు లకు అందజేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలు సుకున్న బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఇది ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని



ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి అందజేసి కూటమి ప్రభుత్వం వారికి ఆపదలో అండగానిలుస్తుందని అన్నారు. వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మద్దతు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తామని,అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీఎం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగలరని ఈ సందర్భంగా తెలియజేశారు. మరింత మందికి ఈ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఇంటూరి

ఉలవపాడు, గుడ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని రావూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు పోలుగంగు శ్రీనివాస్ యాదవ్, ప్రమీల కుమారుడు బాలాజీ, సురేఖ వివాహ కార్యక్రమానికి కందుకూరు నియోజకవర్గం శాస నసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిం చారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, బొబ్బూరి నాగేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిత్యావసర సరుకులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ఉలవపాడు, గుడ్లూరు, మేజర్‌న్యూస్: ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందస్తు చర్యలతోనే మొంథా తుఫాను ప్రభావాన్ని తగ్గించామని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. గుడ్లూరు మండలం రావూరు సచివాలయంలో శుక్రవారం తుఫాను బాధితులకు నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుఫాను సమయంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అధి కారులు,కూటమి పార్టీ నాయకులు తక్షణమే పునరావా స కేంద్రాలకు తరలించి, వారికి మూడు పూటలా భోజనా న్నివైద్య సేవలను అందించారని తెలిపారు. రావూరు సచివాలయం పరిధిలోని పునరావాస కేంద్రాల్లో ఉన్న మత్స్యకారుల కుటుంబాలకు కూటమి



ప్రభుత్వం తర పున 50 కేజీల బియ్యం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, పార్టీ నాయకులు పోలుగంగు కృష్ణ, ఆవుల శీను,చేపల రమణయ్య, సుబ్రమణ్యం, అట్ల కోటయ్య, పొట్లేల మురళి తదితరులు పాల్గొన్నారు.



## కాలువలకు మరమ్మతులు చేపట్టాలి

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల, తుఫా ను ప్రభావం వల్ల పొంగిపొర్లుతున్న వాగులు ,కాలువలు సజావుగానీటి ప్రవాహం జరిగే విధంగా చర్యలు తీసుకో వాలని రాష్ట్ర ఆర్. టి.జి.ఎస్. మరియు ఐ.టి కార్యదర్శి కాటంనేని భాస్కర్ కోస్తా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం స్థానిక అమరావతి సచివాల యం నుండి కోస్తా జిల్లాల కలెక్టర్లతో తుఫాను ప్రభావం వల్ల కాలువల పర్యవేక్షణ, మరమ్మతులు, ముంపు ప్రాంతాల్లో నీటిని తొలగించ దానికితీసుకోవలసిన చర్యల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్.టి.జి.ఎస్ కార్యదర్శి కాటంనేని భాస్కర్ మాట్లాడుతూ తుఫాను ప్రభావం వల్ల కోస్తా జిల్లాలలో పొంగిపొర్లుతున్న కాలువలు, వాగుల మరమ్మత్తులు చేపట్టాలని కలెక్టర్లకు చెప్పారు.కోస్తా జిల్లాలలో పొంగిపొర్లు తున్న కాలువలు, వాగులను డ్రోన్ ల ద్వారా పరివేక్షించా లని ఆయన చెప్పారు. కోస్తా జిల్లాలలో తుఫాను ప్రభావం వలన నష్టపోయిన బాధితులకు పరిహారం అందించి నివేదికలను వెంటనే పంపించాలని ఆయన చెప్పారు. బాపట్ల నుండి వీడియో కాన్ఫరెన్స్‌కి పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో రాబోయే 48 గంటల్లో పొంగిపొర్లుతున్న వాగులు, కాలువల నీటి ప్రవాహం సాధారణ స్థితికి వస్తుందని ఆయన చెప్పారు. పర్చూరు వాగుకు సంబంధించి కాను టూర్ మ్యాప్ ను ఇప్పించ వల సిందిగా కలెక్టర్ కోరారు. జిల్లాలో తుఫాను ప్రభావం వల్ల నష్టపో యిన బాధిత లకు నష్టపరిహారం అందించ దానికి చర్యలు తీసుకున్నా మని ఆయన చెప్పారు. బాపట్లజిల్లా నుండి జిల్లా కలెక్టర్ తో పాటు వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి జి.గం గాధర్ గౌడ్ వ్యవసాయశాఖ ఏ.డి అన్నపూర్ణ తదితరులు పాల్గొ న్నారు.



## వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయం

ఒంగోలు, మేజర్‌న్యూస్: దేశానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు అమోఘమని, స్ఫూర్తిదాయకమని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజుపేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విధుల్లో పునరంకితమవు దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని రాష్ట్రీయ ఏకతా దివస్‌గా జరుపుకు ంటామని తెలిపారు. విశాల భారతావనిని ఏకతాటిపైకి తీసుకువచ్చిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం మనం దరికీ ఆదర్శప్రాయమని అన్నారు. బ్రిటీషర్లు భారత్‌ను విడిచిపోయిన అనంతరం దేశ రక్షణ, సమగ్రత కోసం ఆయన అపారమైన కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ శ్రీని వాసరావు, ఒంగోలు టౌన్ టౌన్ సీఐ లు నాగరాజు, శ్రీని వాసులు, విజయకృష్ణ, ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఆర్ఐలు రమణ రెడ్డి, సీతారామిరెడ్డి, ఒంగోలు సబ్ డివిజన్ ఎస్సైలు మరియు సిబ్బంది ఉన్నారు.

# క్యాండిల్ ర్యాలీ ప్రారంభించిన ఎస్పీ ఉమామహేశ్వర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ శుక్రవారం బాపట్ల పట్టణంలో పోలీస్ అమరుల సంస్మరణార్థం పోలీస్ అధికారులు, సిబ్బంది పట్టణ ప్రజలు విద్యార్థులతో "క్యాండిల్ ర్యాలీ" నిర్వహించారు. ఎస్పీ జెండా ఊపి ర్యాలీని పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద ప్రారంభించి స్వయంగా పాల్గొన్నారు. బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ నుండి గడియార స్తంభం సెంటర్ వరకు అమరవీరులకు జోహార్లు పలుకుతూ ర్యాలీ నిర్వహించారు. గడియార స్తంభం సర్కిల్ వద్ద మానవహారంగా ఏర్పడి పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అక్టోబర్ 21 నుండి 31 తేదీ వరకు పోలీస్ అమరవీరుల త్యాగాలు స్మరించుకుంటూ వారోత్సవాలు జరుపుకున్నామన్నారు. అంతేకాకుండా విద్యార్థులలో, యువతలో చట్టం పట్ల దాని అమలు తీరు పట్ల కూడా అవగాహన కలగడానికి అనేక కార్యక్రమా లు నిర్వహించామని, స్మృతి పెరేడ్ తో ప్రారంభమైన ఈ వారోత్సవాలు విద్యార్థులతో వ్యాసరచన పోటీలు, రక్తదాన శిబిరం, మారథాన్, వాక్ థన్ కార్యక్రమాలు,



డిబేట్ పోటీలు, అమరుల కుటుంబాలను పరామర్శించి సన్మానించడం, వారి త్యాగాలను అందరికీ తెలిసే విధంగా పోస్టర్స్, ఫ్లెక్సీలు ప్రచురించడం, సామాజిక మాధ్యమాల ద్వారా వారి త్యాగాలను తెలపటం వంటి కార్యక్రమాలు చేశామన్నారు. ఈ క్యాండిల్ ర్యాలీ ద్వారా పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు అర్పించి వారోత్సవాలకు ముగింపు పలుకుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటుగా బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, ఏ ఆర్ డీఎస్పీ విజయ సారథి, పట్టణ సీఐ రాంబాబు, రూరల్ సర్కిల్ సీఐ హరికృష్ణ, రూరల్ పిఎస్ సీఐ శ్రీనివాసరావు, ఆర్ఐ శ్రీకాంత్, పట్టణ ఎస్సైలు, రూరల్ ఎస్సై, ఏ ఆర్ ఎస్ ఐ లు వారి సిబ్బంది, బ్యాండ్ బృందం తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com







# బాధితులకు అండగా ఉంటాం

## పాకల, ఊళ్లపాలెం గ్రామాల్లో నిత్యావసర సరుకులు పంపిణీలో మంత్రి స్వామి

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: తుఫాన్ బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అండగా నిలబడతామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి తెలి పారు. శుక్రవారం మండల పరిధిలోని తీర ప్రాంత గ్రామాలైన పాకల, ఊళ్లపాలెం, గ్రామాల లో మత్స్యకారులకు నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుచూపు ఆలోచనల తోనే రాష్ట్రంలో వచ్చిన తుఫాన్ ప్రభావం నుండి సురక్షితంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా బయటపడ్డామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి తుఫాన్ తీవ్రతను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ రాష్ట్రం లోని ప్రజాప్రతినిధులకు, అధి కారులకు అందించిన పలు సూచనలతో తుఫాన్ తీవ్రతను సమర్థవంతంగా ఎదుర్కోగలిగామని మంత్రి తెలిపారు. తుఫాన్ తీవ్రతను ఎదుర్కొనేందుకు కృషిచేసిన ప్రభుత్వ సిబ్బందిని ఆయన అభినంది చారు. ప్రజలకు ఏ చిన్న ఇబ్బంది వచ్చినా అండగా ఉంటా మని హామీ ఇచ్చారు. మత్స్య కారుల సంక్షేమం కోసం వేట నిషేధ సమయంలో అందించే భృతిని 20వేల రూపాయలకు పెంచి మత్స్యకారులకు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఒకటవ తేదీనే పెన్షన్లు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరూ వినియోగించు కొని అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం మత్స్య కారులకు బియ్యం, నిత్యవసర సరుకులను మంత్రి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల తాసిల్దార్ రాజేష్, రాష్ట్రగ్రీనింగ్ అండ్ బ్యూటీఫికే షన్ కార్పొరేషన్ డైరెక్టర్ వేల్పుల సింగయ్య, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మించాల బ్రహ్మయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు సన్నె బోయిన మాలకొండయ్య, పాకల సర్పంచ్ చంద్రశేఖర్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ యస్దాని బాషా, బత్తుల రాజగోపాల్ రెడ్డి, కూనపు రెడ్డి సుబ్బారావు, సుదర్శి ప్రసాదు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చీరాలలో ఎమ్మెల్యే కొండయ్య విస్తృత పర్యటన



చీరాల రూరల్ మేజర్‌న్యూస్:బాపట్లజిల్లా చీరాల నియోజకవర్గం వ్యాప్తంగా తుఫాను ప్రభావిత ప్రాంతాలలో శుక్రవారం ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య విస్తృతంగా పర్యటించారు తోలుత మండలం వాడరేవు గ్రామంలో పర్యటించారు. తుఫాన్ ప్రభావిత ప్రజలకు ఎమ్మెల్యే కొండయ్య చేతుల మీదుగా ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర సరుకులతో బియ్యం పంపిణీ చేశారు. తదనం తరం కావూరివారిపాలెంలో పర్యటించిన ఎమ్మెల్యే కొండయ్య నీట మునిగిన పంట పొలాలను,పంట కాల్వలను పరిశీలించారు.రైతులు ఎవరు అధైర్య పడ వద్దని పంటనష్టం వివరాలు సేకరించి రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## తాగునీటి సమస్యకు పరిష్కారం



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని సుంకేసుల గ్రామంలో ఏర్పడిన త్రాగునీటి ఇబ్బందులను ఎదుర్కొంటున్న ముస్లిం బజారులోని ప్రజలు గత కొన్ని రోజులుగా పడుతున్న సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన గుద్దెపోగు రమేష్ త్రాగునీటి బోరుకు మరమ్మత్తులు చేయించి సమస్యను పరిష్కరించారు.



## టిడిపి నాయకులకు ఘన సన్మానం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని గుంతచెన్నంపల్లె గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు రొంపెర్ల నాగేంద్రను మండల టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో ఇటీవల నూతనంగా మండల టిడిపి అధ్యక్షుడిగా భాధ్యతలు స్వీకరించిన బొబ్బూరి రమేష్, పట్టణ అధ్యక్షుడు బత్తుల వెంకటాద్రి, సీనియర్ నాయకులు యన్.సి.మాలకొండయ్య, తోట శ్రీరాములును నాగేంద్ర ఆధ్వర్యంలో గుంతచెన్నంపల్లె నాయకులు సన్మానించగా చెన్నైలో ఉంటూ మండలంలో టిడిపి అభివృద్ధికి విశేషకృషి చేస్తున్నందుకు అదేవిధంగా టిడిపి తరఫున సమాజసేవలో పాల్గొని గుంతచెన్నంపల్లె గ్రామస్తులకు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధిలో కీలకపాత్ర నిర్వహిస్తున్న రొంపెర్లనాగేంద్రను అభినందిస్తూ మండల టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. బొబ్బూరి రమేష్, యన్.సి.మాల కొండయ్య, ఏ.రామకృష్ణంరాజు, బత్తుల వెంకటాద్రి, పోకల మాల్యాద్రి, దొర తిరపతయ్య, తోట శ్రీరాములు, కోటగిరి సురేష్, కె.నాగేంద్ర, కె.మహబూబ్ బాషా, బిటిరెడ్డి, ఆర్.శ్రీనివాసులు, పలువురు టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక మోడల్ స్కూల్ విద్యార్థులు



కనిగిరి ,మేజర్ న్యూస్ :రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు కనిగిరి లోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికవడం జరిగింది. ఏపీ మోడల్ స్కూల్ లోని 7,9 తరగతులు చదువుతున్న వై.ప్రశాంత్, ఎన్‌వి మోహన్, టి చంద్ర కంచర్లవారిపల్లిలో జరిగిన డివిజన్ స్థాయి వాలీబాల్ పోటీలలో ప్రతిభ కనపరచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ పద్మావతి తెలిపారు. అలాగే ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న కే.ప్రసన్న, ఎన్.నందినిలు ఒంగోలు సింగరాయకొండలో జరిగిన జిల్లా స్థాయి హ్యాండ్ బాల్, బేస్ బాల్, సాఫ్ట్ బాల్ పోటీలలో ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. ప్రిన్సిపల్ తోపాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పిటి టీచర్ జాన్ విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నేషనల్ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యేవిధంగా కృషిచేసి మోడల్ స్కూల్ కీర్తిని చాటాలని ప్రిన్సిపల్ పద్మావతి తులసి పిటి టీచర్ జాన్ విద్యార్థులకు సూచించారు.

# సీతారాములస్వామి, పోలేరమ్మతల్లి విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్యే ఉగ్ర

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని హనుమంతుని పాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారాముల స్వామి, సీతా రామాంజ నేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు ఈ కార్యక్రమం ఇంటర్నేషనల్ కోరమండల్ ప్రైవేట్ లిమిటెడ్ వైస్ చైర్మన్ గంట వెంకటసుబ్బారెడ్డి మరియు గంట శ్రీనివాసరెడ్డి గ్రామ ప్రజల సహకారంతో నిర్మించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం సీతారాంపురం (తురకపల్లి) గ్రామంలో ప్రతిష్ఠించిన శ్రీ శ్రీ పోలేరమ్మ అమ్మవారి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం సర్పంచ్ మారం రెడ్డివాణి రవీంద్రారెడ్డి, సీతారాంపురం తెలుగుదేశం పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, తెలుగు



రైతు అధ్యక్షులు కందుల వెంకటసుబ్బారెడ్డి, తెలుగుదేశంపార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన ఎరిక్షన్‌బాబు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని కటకానిపల్లెలో మొంథా తుఫాను ప్రభావంతో నష్టపోయిన పంట పొలాలను గూడూరి ఎరిక్షన్ బాబు వ్యవసాయ శాఖ అధికారి, అధికారులతో కలిసి కటకాని పల్లెలో ప్రత్యక్షంగా పరిశీలించారు. తొలుత తుఫాన్ ద్వారా నష్టపోయి ఆత్మహత్యాకి పాల్పడిన యువరైతు రసూల్ పరామర్శించి. ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకుంటుందని తెలిపారు. కటకానిపల్లె గ్రామ రైతులతో ముఖాముఖి నిర్వహించి పంట నష్టం గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సాయం చేస్తామని ఎవరు అధైర్య పడొద్దు అని ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు భరోసా ఇచ్చారు. రైతులు వందల ఎకరాలు పంట సాగు చేశామని, ఎకరాకు లక్ష రూపాయలు ఖర్చు చేశానని, కానీ వర్షాల కారణంగా పంట ప్రారంభ దశలోనే నీరు నిలిచిపోయి తీవ్ర నష్టం కలిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తదుపరి గూడూరి ఎరిక్షన్ బాబు రైతులతో కలిసిపంట పొలాలను కూడా పరిశీలించారు పంట పొలాల్లో గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ తుఫాను కారణంగా సంభవించిన పంట నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వ సహాయం



అందేలా చర్యలు తీసుకుంటామని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు షేక్ బాబు, ఏరువా మల్లికార్జున్ రెడ్డి, లాయర్ కాశయ్య, దొడ్డ శేషాద్రి, ఈదర మల్లయ్య, చంటి, కొప్పుల సుబ్బారెడ్డి, ఎలకపాటి చెంచయ్య, వ్యవసాయ శాఖ అధికారి డి.జవహర్ లాల్ నాయక్, వీఆర్వో. వెలుదండ నాగేశ్వరావు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యాల్లో గొట్టిపాటి లక్ష్మీ దంపతులు

దర్శి, మేజర్‌న్యూస్: శ్రీ పద్మావతి కల్యాణ మండపం నందు శ్రీరామనేని చిరంజీవి – అనసూయ కుమార్తె నిశ్చయ తాంబూలాల వేడుకకు హాజరై వధూ వరులు చంద్రబాబు నాయుడు – లక్ష్మీతేజస్వినిలను దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దంపతులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యార్డ్ చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు, ముండ్లమూరు మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నా తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా తూర్పు వీరాయపాలెం గ్రామంలో జరిగిన సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీదమ్మతులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## దేశ సమగ్రతకు సమైక్యతకు నిలువెత్తు దర్పణం పటేల్

**- విసి డి.వి ఆర్ మూర్తి -**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఘనంగా నిర్వర్తించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి ఉపన్యసిస్తు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కు మనిషిగా, గొప్ప దేశభక్తుడుగా, దేశ స్వతంత్ర సమరయోధుడుగా, దేశ సమగ్రతను, సమైక్యతను కాపాడిన మహోన్నతుడు అని పటేల్ కాశ్మీరు, నిజాంను జోనాగడన్ను మరియు 565 సంస్థానాలను మార్గదేశంలో కలిపిన గొప్ప పాలనాదక్షుడు అని సమర్థవంతమైన హోమ్ మినిస్టర్‌గా కీర్తిని గడించిన వ్యక్తి అని, ఈ దేశం గర్వించదగ్గ పాలనాదక్షుడు అని పేర్కొన్నారు. ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసరల్ బి.హరిబాబు, ప్రొఫెసర్ ఎన్. నిర్మల మణిలు మాట్లాడుతూ ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. నిర్వాహణకర్త ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డా యం. హర్ష ప్రీతమ్ దేవ్ కుమార్ మాట్లాడుతు నవభారత నిర్మాతగా దౌత్య చాతుర్యంతో ధైర్య సాహసాలలో జాతి సమగ్రతకు, సమైక్యతకు పాటు పడిన దేశ ఉక్కు మనిషి అని నిజాం సంస్థానాన్ని జోనాగడ్ సంస్థానాన్ని కాశ్మీర్ సంస్థానాన్ని ఒకరక్తపు బొట్టు కారకుండా దేశమును ఏకం చేసిన పాలనాదక్షుడు అని ఆయన ధైర్య సాహసాలను, వ్యక్తిత్వమును ఆయన యొక్క భావ సిద్ధాంత మును విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రొఫెసర్స్ రాజమోహన్, జి.సోమశేఖర్, టి. క్రిష్ణారావు, ఫైనాన్స్ ఆఫీసర్, డాక్టర్ ఆర్.శ్రీనివాస్, డాక్టర్ పి.వెంకట్రావ్, డాక్టర్ బి. పద్మజ, డాక్టర్ కె. అనిత మొదలగు అధ్యాపకులు నాన్ టీచింగ్ స్టాఫ్, వాలంటీర్స్, స్టూడెంట్స్ ర్యాలీ నడిపి విజయవంతం చేశారు.

## ప్రతి రైతును ఆదుకుంటాం



**మొదటి పేజీ తరువాయి** కారణంగా పాడైపోయిన రోడ్ల పునర్నిర్మాణ అంచనాలు వేస్తున్నట్లు తెలిపారు. అంచనాలు పూర్తయిన వెంటనే రోడ్లను పునర్నిర్మిస్తామన్నారు. ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడడంలో జిల్లా కలెక్టర్ నుంచి గ్రామ సచివాలయ ఉద్యోగుల వరకు అందరి సేవలు అభినందనీయమన్నారు. పారిశుద్ధ్య కార్మికులు విపత్కర పరిస్థితిలో వారి విధి నిర్వహణలో శక్తివంచన లేకుండా పని చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణ, ఆర్.టి.జి.ఎస్ నిర్వహణ మూలంగానే విపత్తును సమర్థవంతంగా ఎదుర్కోగలిగామని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు ప్రజాప్రతినిధులను టలీకాన్ఫరెన్స్ ద్వారా అప్రమత్తం చేస్తూ అధికారులతో ప్రజలకు సహాయక చర్యలలో అందుబాటులో ఉంచారన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి నిత్యవసర వస్తువులు సరఫరా చేసి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. మంత్రి వెంట కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధికోసం అడ్డగోలు ఆరోపణలు





**మొదటి పేజీ తరువాయి** సూచించారు. ద్రోణాదులలో రచ్చబండ వద్ద ఉన్న రైతులతో ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. మార్టూర పునరావాస కేంద్రంలో బాధితులకు అత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఇటీవల కర్నూలు జరిగిన బస్సు ప్రమాదంలో పూసపాడు చెందిన గన్నమనేని ధాత్రి మృతి చెందడంతో ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. అత్యవసర వైద్య సహాయం కోసం ఎమ్మెల్యే ఏలూరి సిఫారసు మేరకు మంజూరైన ఎల్ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్) చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి అందజేశారు. అలాగే పూనూరు కు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త చింతల వాసు మృతి చెందగా ఆ కుటుంబానికి ఎమ్మెల్యే ఏలూరి ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు.







# తుఫాన్‌లోనూ విద్యుత్ ఉద్యోగుల నిరంతర సేవలు

- దెబ్బతిన్న కరెంట్ స్థంబాలు, సబ్ స్టేషన్లలోకి వచ్చిన వరద నీళ్ళు
- జిల్లాలో శరవేగంగా విద్యుత్ పునరుద్ధరణ పనులు
- ప్రజలకు నిరంతరం విద్యుత్ సరఫరాకు వేగవంత చర్యలు
- విపత్తులో విద్యుత్ ఉద్యోగుల నిర్విరామ సేవలకు అభినందనలు
- విద్యుత్ శాఖ జిల్లా సూపరిండెంట్ ఇంజనీరు కట్ట వెంకటేశ్వర్లు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలో శరవేగంగా విద్యుత్ పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని, తుఫాన్ సమయంలో విద్యుత్ ఉద్యోగులు అందించిన సేవలు భేష్ అని విద్యుత్ శాఖ జిల్లా సూపరిండెంట్ ఇంజనీరు కట్ట వెంకటేశ్వర్లు కొనియాడారు. శుక్రవారం పత్రికా ప్రకట ద్వారా పలు విషయాలు మాట్లాడారు. జిల్లాలో విద్యుత్ పునరుద్ధరణ కోసం కృషి చేసిన 1576మంది విద్యుత్ కార్మికులకు, 175మంది అధికారులకు, పేరుపేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విపత్తు సమయం లో ఎంతో చాకచక్యంగా వ్యవహరించి తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న 500విద్యుత్ స్తంబాలను పునర్నించారు. 27కెఎం మేర దెబ్బతిన్న తీగలను సరిచేసి పాడైన 164 పరివర్త కాలను మార్చి అంతరాయం కల్గిన 3 నుండి 4 గంటల్లో మరలా విద్యుత్ సరఫరాను జిల్లా ప్రజలకు అందించడం విద్యుత్ సరఫరాను జిల్లా ప్రజలకు అందించడం విద్యుత్ శాఖ నిబద్ధతకు నిదర్శనం అని తెలిపారు. మొత్తం మీద జిల్లా విద్యుత్ శాఖకు 2.1కోట్ల నష్టం వాటిల్లిందని తెలిపారు. అంతే కాకుండా 5 విద్యుత్ ఉప కేంద్రంలో వరద నీరు ప్రవేశించి సామాగ్రి పాడైన వాటికి మరమ్మత్తులు చేసి మరలా విద్యుత్ పునరుద్ధరణ చేశారు. తుఫాన్ వలన జిల్లాలో ప్రజలకు విద్యుత్ అంతరాయం కలగకుండా ప్రాణ నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని విద్యుత్‌శాఖ ఎస్ఈ కె.వెంకటేశ్వర్లు తెలియజేశారు.

# ముంపు ప్రాంతాల్లో ఇబ్బందుల్లేకుండా చూడాలి





**మొదటి పేజీ తరువాయి**

యుద్ధప్రాతిపదికన చేపట్టాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు.

**చదలవాడ ఎస్టీ కాలనీ సందర్శన**

అనంతరం జిల్లా కలెక్టర్, నాగులుప్పలపాడు మండలం, చదలవాడ ఎస్టీ కాలనీని సందర్శించి ముంపుకు గురైన రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో మాట్లాడుతూ, వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకుంటూ, పునరావాస కేంద్రంలో భోజన వసతులు ఎలా వున్నాయి, త్రాగునీరు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

గుండ్లకమ్మ వాగు నుండి నీటిని విదుల చేయడంతో ఈ కాలనీ మొత్తం ముంపుకు గురైందని, దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీ వాసులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే రోడ్లు ఎత్తు పెంచేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కాలనీ వాసులకు తెలపడం జరిగింది. ఈ కాలనీలో వైద్య బృందాలను పంపి వైద్య అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని ఈ సందర్భంగా వైద్యాధికారులను ఆదేశించారు. అనంతరం చదలవాడలోని రామన్న చెరువును పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట ఒంగోలు ఆర్డిఓ లక్ష్మి ప్రసన్న, కొత్త పట్నం మండల ప్రత్యేక అధికారి, డిఆర్‌డిఏ పిడి నారాయణ, నాగులుపాడు మండల ప్రత్యేక అధికారి, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర రావు, మత్స్య శాఖ జేడి శ్రీనివాసరావు, సంబంధిత మండల అధికారులు, పంచాయతీ, ఇరిగేషన్ శాఖల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాటతప్పని 'జనార్ధన్'

**మొదటి పేజీ తరువాయి** ప్రకటన ఒకసారి పరిశీలిస్తే...

**శాశ్వత పరిష్కారం అవసరం**

పోతురాజుకాలువ ఆధునీకరణ పనులకు సంబంధించి డిపిఆర్ (డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్) తయారు చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు చెప్పినట్లు ఎమ్మెల్యే జనార్ధన్ తెలిపారు. ఇప్పుడున్న పరిస్థితుల ప్రకారం కాలువను ఆధునికరించాలంటే సుమారు రూ.150 కోట్లు అవసరమవుతుందని వివరించారు. పోతురాజుకాలువతో పాటు నల్ల వాగును కూడా ఆధునీకరించాలనేది తమ లక్ష్యమని వివరించారు. పోతురాజు కాలువ, నల్లవాగు ఆధునీకరణకు సంబంధించి సుమారు రూ.250 కోట్లు నిధులు అవసరమవుతాయని ఎమ్మెల్యే చెప్పారు. ఈ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపుతామని ఆయన వివరించారు. ప్రభుత్వం నుంచి ఆ నిధులు తీసుకువచ్చి ఒంగోలు నగర వరద ముంపుకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే చెప్పారు. పోతురాజు కాలువ వల్ల ఒంగోలు ముంపుకు గురికాకుండా ఉండాలంటే కాలువకు ఇరువైపులా రివిట్మెంట్ చేసి, కింద కాంక్రీట్ బెడ్ పరవాలని, అలా చేస్తే ఎలాంటి పిచ్చి మొక్కలు మొలవడానికి ఆస్కారం ఉండ దని, అప్పుడే కాలువలో నీరు సాఫీగా వెళుతుందని, ఒంగోలుకు వరద ముంపు నుంచి శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే చెప్పారు. పోతురాజు కాలువ, నల్లవాగు ఆధునీకరణ పనులు పక్కా ప్రణాళికతో చేస్తే భవిష్యత్తులో ఒంగోలు నగరానికి ఎలాంటి ముప్పు ఉండదని ఎమ్మెల్యే స్పష్టంగా ప్రకటించారు.

**కాలువపై ఇన్నర్ రింగ్ రోడ్డు**

పోతురాజు కాలువకు ఇరువైపులా ఇన్నర్ రింగ్ రోడ్డు కూడా తాము కొత్త డిపిఆర్‌లో ప్రతిపాదించినట్లు ఎమ్మెల్యే చెప్పారు. కాలువకు ఇరువైపుల రోడ్డు ఏర్పాటు చేసి ఆ రోడ్డుమీద వాహనాలు వెళ్ళే విధంగా చూస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇదే జరిగితే ఒంగోలు నగరంలో కొంతమేర ట్రాఫిక్ కష్టాలు నుంచి కూడా ప్రజలకు ఉపశమనం లభిస్తుంది.

**4 వేల కుటుంబాల్లో ఆనందం**

పోతురాజు కాలువ మీద ఉన్న ఆక్రమలను తొలగించబోమని ఎమ్మెల్యే జనార్ధన్ చేసిన ప్రకటన కాల్వ కట్టమీద, దానిని ఆనుకొని నివాసం ఉంటున్న దాదాపు నాలుగు వేల కుటుంబాలలో ఆనందాన్ని నింపుతుంది. నగరంలోని పేర్నమిట్ట సమీపంలో ప్రారంభమయ్యే పోతురాజు కాలువ కొప్పోలు వరకు విస్తరించి ఉంది. దాదాపు 13 కిలోమీటర్లు పొడవు ఉంటుందని అంచనా. కాలువకు ఇరువైపులా నివాసాలు ఏర్పాటు చేసుకొని గత అనేక దశాబ్దాలుగా సుమారు 20 వేల మందికి పైగా ప్రజలు నివాసం ఉంటున్నారు. వీరి నివాసాలను తొలగించేందుకు గతంలో అనేకసార్లు సర్వేలు చేసి దాదాపు 4వేల ఇళ్లకు మార్కింగ్ కూడా ఇచ్చారు. అప్పటినుంచి ఎప్పుడు పోతురాజు కాలువ ఆధునీకరణ పనులు ప్రస్తావన వచ్చినా కాల్వ కట్టమీద ఉన్న ప్రజల్లో అలజడి కనబడుతుంది. తమ ఇళ్లను ఎప్పుడు తొలగిస్తారో అనే భయం వారిని వెంటాడుతోంది. ఈ నేపధ్యంలో కాల్వ కట్టమీద ఉన్న పేదల ఇళ్ల జోలికి పోమని ఎమ్మెల్యే తాజాగా చేసిన ప్రకటన ఆ ప్రాంతంలో నివాసం ఉండే ప్రజల్లో ఎంతో ఆనందాన్ని నింపుతోంది.

**లోతు పెంచితే సరిపోతుంది**

ఇక ఎమ్మెల్యే చేసిన ప్రకటనలో కీలకమైన అంశం పోతురాజు కాలువ మీద ఆక్రమణలు తొలగించకుండా ఇప్పుడు అందుబాటులో ఉన్న స్థలంలోనే ఆధునీకరణ పనులు చేపట్టేటప్పుడు లోతు పెంచితే సరిపోతుంది అనేది ఎమ్మెల్యే సూచన. కాలువలో చాలా స్థలం ఉందని, దాన్ని సక్రమంగా వినియోగించి ఆధునీకరణ పనులు చేయడతామని ఎమ్మెల్యే స్పష్టంగా విలేకరుల సమావేశంలో చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యే సూచనల మేరకు ఆధునీకరణ పనులు ముందుకు వెళితే ఎక్కడైనా ఒకటి అర ఆక్రమణలు తప్పా 99 శాతం నివాసాలను తొలగించాల్సిన అవసరం ఉండదు.పోతురాజు కాలువ ఆక్రమణల విషయంలో ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# అభివృద్ధి పనులకు రూ.22.77 కోట్ల పాలకమండలి ఆమోదం



అద్దంకి మేజర్‌న్యూస్: అద్దంకి పురపాలక సాధారణ సమావేశంలో రూ.22.77 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. శుక్రవారం ఉదయం పురపాలక సాధారణ సమావేశం చైర్ పర్సన్ లక్కెనబోయిన ఎస్తేరమ్మ అధ్యక్షతన జరిగింది. మొత్తం 27 అంశాలను ఆర్.ఐ. అర్జునరావు చదివి వినిపించగా సభ్యులు ఆమోదం తెలిపారు. ఇందులో రూ.15 కోట్లతో పీ పీ పీ విధానంలో చేపట్టనున్న మినీ బైపాస్ నిర్మాణం, రూ.3.30 కోట్లతో చేపట్టనున్న అద్దంకి టౌన్ హాల్ నిర్మాణం, ఎస్.సీ. ఉపప్రణాళిక నిధులు రూ. మూడుకోట్లు, ఒంగోలు అర్బన్ డెవలప్ మెంటు ఆథారిటీ గ్రాంటు రూ.1.25 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. సాధారణ నిధులతో 1,18,19 వార్డుల్లో చేపట్టనున్న సైడు కాలువలు, సిమెంటు రహదారుల నిర్మాణానికి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.

### అన్ని వార్డులకు సమాన అవకాశాలు ఇవ్వాలి
**- ఒకటో వార్డు కౌన్సిలర్**

పురపాలక సంఘం పరిధిలో మంజూరు అయిన గ్రాంట్లు, సాధారణ నిధులను అన్నివార్డులకు సమానంగా ఇవ్వాలంటూ ఒకటో వార్డు కౌన్సిలర్ కొత్తగొర్ల వెంకట సుబ్బారావు (బాలు) కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి జోక్యం చేసుకున్న తెదేపా కౌన్సిలర్లు మాగులూరి తిరుపతమ్మ, కంపా రజని, రంగిశెట్టి సుభాషిణి, షేక్ జాకీరా, మొండితోక సీతమ్మ తదితరులు అభ్యంతరం వ్యక్తం చేశారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో తెదేపా కౌన్సిలర్ల వార్డుల్లో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని, అన్ని వార్డుల్లో సమానంగా అభివృద్ధి జరుగుతున్న సమయంలో వైకాపా కౌన్సిలర్లు ఈ విధంగా మాట్లాడటం సమంజసం కాదంటూ విరుచుకుపడ్డారు. ఇదే విషయమై చైర్ పర్సన్ కూడా తమపార్టీ కౌన్సిలర్లను సమర్థిస్తూ మాట్లాడారు. దీంతో కొద్దిసేపు చైర్ పర్సన్ వర్సెస్ తెదేపా కౌన్సిలర్ల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. కమిషనర్ డి. రవీంద్ర కల్పించుకుని ఇరుపక్షాలు కౌన్సిలర్లు సంయమనం పాటించాలని సూచించారు. అన్ని వార్డుల్లో సమాన అభివృద్ధి జరుగుతుందని వెల్లడించారు.

## నేడు శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి లక్ష బిల్వార్చన మహోత్సవం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసియున్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో దేవస్థానం ట్రస్ట్ కొడాలి శంకర్రావు ఆధ్వర్యంలో శనివారం దేవాలయంలో లక్ష బిల్వార్చన మహోత్సవం జరుగుతున్నదని శంకర్రావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచాబత్తుని మల్లేశ్వర రావు,రాచబత్తుని ఓం ప్రకాష్,రాచాబత్తిని నాగరాజు,రాచాబత్తిని రుద్ర పశుపతిరావు, చిరంజీవి,రాచా బత్తుని షణ్ముఖ శంకర్,రాచా బత్తిని ధనప్రసాదు ల దంపతులు పాల్గొని పూజలు నిర్వహిస్తారని శంకర రావు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.



## మెంథా బాధితులకు బియ్యం సరుకులు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం గ్రామంలో మెంతా తుపాను బాధితులకు గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముందు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ఆస్తి,ప్రాణ నష్టాలు జరగలేదన్నారు. కార్యక్రమంలో టీడీపీ యూనిట్ ఇంచార్జి చీరాల శ్రీనివాసరెడ్డి, వార్డు మెంబర్ నాగ బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

## మోపాడులో కోటి సంతకాల సేకరణలో గంగసాని



పామూరు, మేజర్‌న్యూస్: ప్రతి మనిషికీ వైద్యం హక్కే కానీ సౌఖ్యవర్గాలకు మాత్రమే అందే సౌకర్యం కాదని వైఎస్సార్‌సిపి పామూరు మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర వైఎస్సార్‌సిపి అధ్యక్షుడు వైఎస్ జగన్ పిలుపు మేరకు చేపట్టిన కోటి సంతకాల ఉద్యమం కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ పిలుపుమేరకు పామూరు మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగసాని హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య రంగం ప్రజావసరానికి కాకుండా వ్యాపారంగా మారిపోతుందన్నారు. ప్రైవేటు మెడికల్ కాలేజీలు అధిక ఫీజుల పేరుతో మధ్యతరగతి, పేద విద్యార్థుల కలలను నాశనం చేస్తున్నాయన్నారు. ఈ పరిస్థితికి ముగింపు లేకపోతే ఆరోగ్య హక్కు కాగితం మీదే మిగిలిపోతుందన్నారు. అందుకే వైఎస్సార్‌సిపి కోటి సంతకాల ఉద్యమం చేపట్టింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యుడు చప్పిటి సుబ్బయ్య, దండు నారాయణ రెడ్డి, అంబరవరపు లక్ష్మీనారాయణ రెడ్డి, పాలకొండ హజరత్ రెడ్డి,దండు నారాయణ రెడ్డి, అంబరవరపు లక్ష్మీ నారాయణ రెడ్డి,పాల కొండ హజరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావైద్య విధానాన్ని కాపాడండి: చింతలపూడి

అద్దంకి మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణం,18వ వార్డు కట్టకిందపాలెం నందు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్‌పీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావైద్య విధానాన్ని కాపాడడం మనందరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైఎస్ఆర్‌పీ ఉపాధ్యక్షుడు, పట్టణ పార్టీ అధ్యక్షుడు, కౌన్సిలర్, వార్డు ఇం చార్జ్‌లు, వివిధ హోదాలలో ఉన్న వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## దెబ్బతిన్న పొలాలను పరిశీలన

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మొంథా తుఫాను ప్రభావం వల్ల భారీ వర్షాలు రావడంతో మండలంలోని రైతులు వేసిన వారి పంటలు ముంపుకు గురి అవ్వడంతో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం మండలం లోని పలు గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి విజ యరాజు పర్యటించి పొలాలను పరిశీలిస్తున్నారు. బావాజీ పాలెం, కోనఫలెం, కూచినపూడి, గ్రామాలలో పర్యటించి పొలాలను పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేస్తున్నారు. ఆయన వెంట కూచినపూడి విఆర్ఓ వేణు, కూచినపూడి టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు కేసన ఎల్లారయ్యా, రైతులు ఉన్నారు.

## శ్రీ సీతారామ కళ్యాణ వేదిక ప్రారంభోత్సవం





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామపంచాయతీలోని అద్దేపల్లి గ్రామంలో శ్రీరామ నామ క్షేత్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ కళ్యాణ వేదికను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన హోమ క్రతువులో కొన్ని పాటి భాస్కరరావు, సూర్యకుమారి,కొన్ని పాటి సత్యసాయి,ఝాన్సీ వాణి,డొక్కు సుబ్బారావు.. నాంచారమ్మ, పాల కుర్తి రామకృష్ణ రాము..నిర్మల దంపతులు పూజలో పాల్గొన్నారు. కళ్యాణ వేదికను పెదముతేవి మహాపీఠాధిపతి ముతేమి గౌరవ కృష్ణ గురువు దేవులచే ప్రారంభించబడింది. పూజ హోమ క్రతువులను కూరపాటి సుధాకర్ శాస్త్రి,కౌతా సత్య వెంకట నాగరాజు లు నిర్వహించారు. శుక్రవారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు హరే రామ హరే రామ హరే కృష్ణ హరే కృష్ణ హరినామ సంకీర్తనలను మార్వెండయ భజన సమాజం శ్రీ సాయి భక్త భజన సమాజం వారు నిర్వహించారు. మధ్యాహ్నం కళావేదికలో అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమాలను రామ నామ క్షేత్రం కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## చెనికల నిశ్చితార్థ వేడుకలలో దారపనేని



పామూరు, మేజర్ న్యూస్ : నవనవలా అలంకరించిన సుందరకమల నిలయం వేదికగా చెనికల కుటుంబం నిశ్చితార్థ వేడుకతో హర్షధ్వానాలతో మార్మోగింది. పామూరు మండల పరిధిలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని జంగాలపల్లె గ్రామానికి చెందిన చెనికల వెంకటేశ్వరరావు, చెంచులక్ష్మి దంపతుల కుమార్తె శ్రావణి బాలేబోయిన మాలకొండరాయుడు, తిరుపతమ్మ దంపతుల కుమారుడు ప్రవీణ్ కుమార్‌ల నిశ్చితార్థ వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ప్రవీణ్ కుమార్, శ్రావణి జీవితం ఆనందంతో, విజయాలతో నిండాలని ఆకాంక్షించారు. నిశ్చితార్థ వేడుకల కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాలకొండయ్య, చెనికల మాలకొండయ్య, చెనికల చినమాలకొండయ్య, చెనికల నాగేశ్వరరావు, మానం మల్లికార్జునరావు, కిరణ్, బొద్దు సుధాకర్, రవి, చెనికల రామయ్య, మానం రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## స్టేట్ బ్యాంక్ రహదారిలో వైద్య శిబిరం

పామూరు, మేజర్ న్యూస్ : పట్టణంలోని పాత స్టేట్ బ్యాంక్ రహదారిలో ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వైద్య సేవలు పొందారు. వైద్యులు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి షేక్ హాజీగౌస్, బూత్ ఇంచార్జీలు సయ్యద్ ఖాదర్ బాషా, సలాం ఖాజా మొహిద్దీన్, మెబినా మౌలాలి, కె ఎస్ ఎస్ సభ్యులు సభ్యులు హరిత, షాహీర, ఏఎన్ఎం సమీనా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణంలో భారత్ ఏక్తా ర్యాలీలో తాండ్ర



బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలో శ్రీ ఛత్రపతి శివాజీ స్మారక సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం భారీస్థాయిలో భారత్ ఏక్తా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. పట్టణం లో ఇంత పెద్ద ఎత్తున భారతదేశ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా భారీస్థాయిలో భారత్ ఏక్తా ర్యాలీ నిర్వహించటం సంతోషకరంగా ఉందని తాండ్ర సాంబశివ రావు తెలిపారు. పట్టణం లోని మున్సిపల్ హై స్కూల్ నుండి టౌన్ హాల్ వరకు జరిగిన ర్యాలీని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రారంభించగా, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సమాజసే వకులు, అనేక పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రముఖ బీజేపీ జిల్లా అధ్యక్షులు బంగారు బాబు, ప్రముఖ బీజేపీ నాయకులు మోహన్ గౌడ్, తిలక్, కోట్రా శివరామకృష్ణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరాజు, శర్మ, బాపట్ల మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణారావు, జాయింట్ సెక్రెటరీ పీటా సారధి, సీనియర్ మాజీ సైనికులు డి వెంకటేశ్వర్లు, పసుపులేటి ప్రసాద్, మాజీ సైనికులు పాల్గొన్నారు.





## ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ ఐక్యత దినోత్సవం

బాపట్ల, మేజర్‌న్యూస్: ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ ఐక్యత దినోత్సవం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు భారత తొలి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని కళాశాలలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ వైస్ శృతి జి నాగరాజు శ్రీధర్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



# తుపాను దెబ్బతిన్న రోడ్లను పునర్నిర్మించాలి

### కొండేపి నియోజకవర్గంలో దెబ్బతిన్న సిసి, బిటి రోడ్లు, కల్వర్టుల వివరాలను సేకరించాలి

### పునర్నిర్మాణానికి అయ్యే ఖర్చుపై సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలి

### మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అధికారులకు ఆదేశం

టంగుటూరు, మేజర్‌న్యూస్ : తుఫాన్ దాటికి కొండపి నియోజకవర్గంలో దెబ్బతిన్న రోడ్లు, వాటి పునర్నిర్మాణానికి అయ్యే ఖర్చుపై సమగ్ర నివేదిక రూపొందించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ అధికారులతో మంత్రి డిబివి స్వామి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా నియోజకవర్గంలో పాడైపోయిన సిసి రోడ్లు, బీటీ రోడ్లు, ఇతర రోడ్ల వివరాలు సేకరించి వాటి పునర్నిర్మాణానికి అయ్యే ఖర్చుపై సమగ్ర నివేదిక అందించాలన్నారు. పూర్తిగా దెబ్బతిన్న కల్వర్టుల స్థానంలో కొత్త వాటి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. పొలాలకు వెళ్లే డొంక రోడ్లు కూడా ఎంత మేర పాడయ్యాయో వివరాలు సేకరించి త్వరితగతిన నివేదిక అందజేయాలని మంత్రి స్వామి ఆదేశించారు.



# శ్రీ భవ్య రుమటాలజీ క్లినిక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని 48వ డివిజన్ పరిధిలో వెంకటేశ్వర నగర్‌లో నూతనంగా నెలకొల్పిన శ్రీ భవ్య రుమటాలజి ఆర్థరైటిస్ క్లీనిక్‌ను శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ప్రారంభించారు. ముందుగా దామచర్లకు డాక్టర్ చింతల భవ్య పుష్ప గుచ్చాలు అందజేసి సాదరంగా స్వాగతం పలికారు. హాస్పిటల్ ప్రారంభోత్సవం అనంతరం మీడియాతో దామచర్ల మాట్లాడుతూ ఒంగోలులో రుమటాలజీ సేవలు అందుబాటులోకి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీభవ్యను అభినందించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ డా. కామేపల్లి సీతారామయ్య, ఐఎంఎ కార్యదర్శి డా. జాలాది మణిబాబు, కమ్మవారి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మండవ మురళీ కృష్ణ, ప్రముఖ వైద్యులు డా. విజయ రాఘవరావు, టిడిపి నగర అధ్యక్షులు మదన్, తదితరులు పాల్గొన్నారు.



# తుపాను బాధితులను ఆదుకుంటాం

### ప్రజలు, రైతులకు అండగా ప్రభుత్వం - ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం చేయాలి

### ఒంగోలు మండలంలో ముంపునకు గురైన ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : తుపాను బాధితులను ప్రభుత్వం అన్నీ విధాలుగా ఆదుకుంటుందని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ హామీ ఇచ్చారు. శుక్రవారం ఒంగోలు మండలంలోని మెంధా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలు వలేటివారిపాలెం, కరవాది, ఉలిచి, బొద్దులూరివారి పాలెం, దేవరంపాడు గుండాయిపాలెం గ్రామాల్లో పర్యటించారు. అక్కడ ప్రజలతో మాట్లాడారు. ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో నీటమునిగిన పొలాలను, గుండ్లకమ్మ ప్రవావిక ప్రాంతాలలో పరిశీలించి, రైతులతో మాట్లాడటం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రజల పక్షాన పూర్తిగా







నిలబడి ఉందని వారికి భరోసా ఇచ్చారు. ప్రతి బాధిత ప్రజల నష్టం ఖచ్చితంగా నమోదు అయ్యేలా, అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, టిడిపి మండల, గ్రామ నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.





## రవిప్రియ మాల్‌లో కార్పొరేట్ స్థాయిలో

# 'ఫన్ ఫినిటీ గేమింగ్ వరల్డ్'

### ప్రారంభించిన ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్ విజయ్‌కుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులో ఏదైనా కొత్తదనాన్ని పరిచయం చేయాలంటే అది ఒక్క కంది రవిశంకర్‌కు మాత్రమే సాధ్యపడుతోందని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. శుక్రవారం రవి ప్రియ మాల్‌లో కంది రవిశంకర్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫన్ ఫినిటీ గేమింగ్ వరల్డ్‌ను ఎమ్మెల్యే దామచర్ల ప్రారంభించారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పారంభించి నిర్వాహకులైన కంది సాయినాథ్ కంది విష్ణుమోహనలను అభినందించారు. ప్రారంభించిన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ ఒంగోలు ప్రజలకు ఏదో ఒక కొత్తదనాన్ని పరిచయం చేసేందుకు కంది రవి శంకర్ ఆయన ఫ్యామిలీ ముందుంటారని పేర్కొన్నారు. వాటి వల్లే ఒంగోలు నగరానికి కార్పొరేట్ కళ వస్తుందని పేర్కొన్నారు. తాజాగా ఫన్ ఫినిటీ గేమింగ్ వరల్డ్ ఇక్కడ స్థాపించడం మంచి శుభ పరిణామం అన్నారు. చిన్నపిల్లలతో పాటు పెద్ద వాళ్ళు కూడా సరదాగా ఎంజాయ్ చేసేందుకు



ఎన్నో అద్భుతమైన గెమింగ్స్ ఏర్పాటు చేశారని అన్నారు. ఏపీలో ఎక్కడా లేని విధంగా అనేక ఆటలకు సంబంధించిన ఆర్టికల్స్ ఇక్కడ ఉండడం అభినందనీయమని పేర్కొన్నారు. రవిశంకర్ గ్రూప్స్ యండి కంది రవిశంకర్ మాట్లాడుతూ అనేక రకాలైన గేమ్స్‌తో పాటు చిన్న పిల్లల బర్తడేలు చేసుకోవాలంటే ఇది అనువైన ప్లేస్ అని, అతి తక్కువ ఖర్చుతో ఇక్కడ చక్కగా పిల్లల బర్త్‌డేలు చేసుకోవచ్చుని అన్నారు. ఇక్కడ బిగ్గెస్ట్ బంపర్ కార్ జోన్, ఫ్యామిలీ వర్చువల్ రియాలిటీ జోన్, బర్త్‌డే పార్టీ జోన్ ఇంకా అనేక రకమైన అంశాలు ఇక్కడ ఉన్నాయని అన్నారు. ఎప్పటి నుండో తన వ్యాపార అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌కు సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్‌కీ రవిశంకర్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఫన్ఫినిటీ బ్రోచర్ ఆవిష్కరించారు. అలానే సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్‌కుమార్, ఒడా చైర్మన్ షేక్ రియాజ్ రవి శంకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ సీతారామయ్య, మండవ మురళీకృష్ణ, ఫన్ఫినిటీ గేమింగ్ వరల్డ్ ఫౌండర్ సీఈవో కంది సాయినాథ్, ఫన్ఫినిటీ గేమింగ్ వరల్డ్ డైరెక్టర్ కంది విష్ణుమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను త్వరగా పరిష్కరించాలి: ఎమ్మెల్యే ఇంటూరి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించి,ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికీ చేరేలా అధికారులు కృషి చేయాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి అధికారులు పెద్దపీట వేయాలని, పారిశుద్ధ్య నిర్వహణను పంచాయతీ



కార్యదర్శులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఆఫీసులకు వచ్చినప్పుడు అధికారులు సమయపాలన పాటించాలని, ప్రజా సమస్యల పట్ల ఎవరు అలసత్వం వహించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సురేష్ బాబు, తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీపీ వాయల మస్తానమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు పాల్గొన్నారు.

# కార్మికులు ఐక్యమత్యతతో సమస్యలను పరిష్కరించుకోవాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: కార్మికులు ఐక్యమత్యం పెంచుకొని తమ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు సూచించారు. శుక్రవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ కార్మికులు, ఏఐటీయూసీ నాయకులు ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ముందుగా ఏఐటియుసి జెండాను కమిషనర్ ఎగురవేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకువెళ్తే తప్పనిసరిగా మీ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకొని కార్మికుల సమస్యలను పరిష్కరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.బాపట్ల జిల్లా వర్కింగ్



ప్రెసిడెంట్ పడమటి బిక్షాలు, ఏఐటీయూసీ కన్వీనర్ సింగం వాణిశ్రీ, ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు కనిగంటి రమేష్ ఏఐటియుసి నియోజకవర్గ నాయకులు కోన శ్రీనివాసరావు, రేపల్లె మున్సిపల్ కార్మికుల అధ్యక్షుడు శ్రీరామ్ శెట్టి శ్రీనివాసరావు, ఏఐటీయూసీ నాయకులు ఆవుల సాంబశివరావు, నాంచారయ్యలు మాట్లాడుతూ ఎందరో మహా నాయకుల ప్రాణ త్యాగాలు అర్పి ంచి కార్మికుల హక్కులను కాపాడుకున్నారని ఈ సందర్భంగా ఆ మహా నాయకుల త్యాగాలను గుర్తు చేసుకుని జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు, కనకారావు, ఎస్.కె గౌస్, ఇసుకపల్లి గోడౌన్ కార్మికులు ఎం. వసంతరావు, అమర్తులూరరీ చంటి, రవీంద్ర, బి రామయ్య, సిహెచ్ సునీల్, కే రాము మున్సిపల్ కార్మికులు ఎన్ సుబ్రహ్మణ్యం, వై వేణు, జి శివ పార్వతి, ఎస్ శివరామకృష్ణ, మండే శాంత కుమారి, పి కోటయ్య, టి శ్యామల, వై పోతురాజు, టి. వెంకటరమణ, సుజాత, డి అర్జున్ రావు, ఎస్ శ్రీనివాసరావు, ఎం శంకర్, ముత్యాల లక్ష్మణరావు వై వెంకన్న, ఎస్ నాగరాజు, శీలం కోటయ్య, తదితర మున్సిపల్



## తుఫాను నష్ట నివారణ చర్యలు

అద్దంకి మేజర్‌న్యూస్: తుఫాను నష్ట నివారణ చర్యలు తీసుకోవాలని ఏరువాక కేంద్రం బాపట్ల శాస్త్రవేత్త కె అచ్యుత్ రాజు తెలిపారు. వ్యవసాయ పరిశోధనా స్థానం,బాపట్ల శాస్త్రవేత్త హరిత, సహాయ వ్యవసాయ సంచాలకులు బి ఎఫ్రాయిము, మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తో కలిసి మండలంలోని గోపాలపురం, చక్రాయపాలెం, చినకొత్తపల్లి గ్రామాలలో దెబ్బతిన్న పొలాలను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. వరిలో ఉల్లికోడు తెగులును గుర్తించారు. నివారణకు రైతులకు పలు సూచనలు చేశారు. మొక్కజొన్న లో నీటిని వెంటనే తీసివేయాలని సూచించారు. ప్రత్తి లో ఆకు మచ్చ తెగులు రాకుండా ఉండటానికి కాపర్ ఆక్సీ క్లోరైడ్ పిచికారీ చేయాలన్నారు. మొక్కజొన్న లో కండెలు నీళ్లలో లేకుండా చూసుకోవాలని లేనట్లయితే బూజు వచ్చే అవకాశం ఉంటుందని రైతులు కాలువ ల ద్వారా నీటిని బయటకు వెళ్లగట్టాలని సూచించారు. మినుము పంట కాయ దశలో ఉండడంతో 40 శాతం పైగా దెబ్బతింద న్నా రు. పంట సాగు వివరాలను నమోదు చేసి ఉన్నతాధికా రులకు నివేదికలు పంపనున్నట్లు ఏడిఏ ఎఫ్రాయం తెలి పారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు ఉన్నారు.




## గజ ఈతగాళ్లకు నూతన యూనిఫామ్ పంపిణీ

బాపట్ల, మేజర్‌న్యూస్: సూర్యలంక సముద్ర తీరం స్నానాలకు వచ్చేటువంటి యాత్రికులను అలలు తాకిడిప్రమాదాల నుండి రక్షిస్తున్నటువంటి గజ ఈతగాళ్లకు నూతన యూనిఫామ్స్ శుక్రవారం అందజేసిన జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ. ఆయన మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణాలను రక్షించిన గజ ఈతగాళ్లకు నూతన యూనిఫాం అందజేయడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. సూర్యలంక సముద్ర తీరానికి వచ్చే భక్తుల ప్రాణాలకు రక్షణ గజేతగాళ్ళని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పోలేరమ్మ దేవస్థానం కోశాధికారి రాగం శివరాంప్రసాద్, గండూరి మోహన్, సిగిరిశెట్టి సంజయ్ నాయుడు, మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు బిజెపి నివాళి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారత దేశం ఉక్కు మనిషి స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ వల్లభాయి పటేల్ 150 జయంతి సందర్భంగా గిద్దలూరు పట్టణ బీజేపీ ఆధ్వర్యం లో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె వి నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని



సర్ధార్ వల్లభాయి పటేల్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్య క్రమం లో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు,మాజీ జిల్లా ఎస్ సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య,గిద్దలూరు పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు వెంకటేశ్వర్లు ,సీనియర్ నాయకులు మునగ నూరి రామకృష్ణ,పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, రా చర్ల మండల నాయకులు డి మహేష్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె వి నారాయణ మాట్లాడుతూ స్వదేశీ సంస్థానాల విలీనం కోసం మొదటి ఉప ప్రధాన మంత్రి సర్దార్ వల్లభాయి పటేల్ ఎంతో కృషి చేశారని,అలాగే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు అక్టోబర్ 31 నుండి నవంబర్ 25 వరకు వల్లభాయి పటేల్ ఆశయ సాధన కు పార్టీ నాయకులు కార్యకర్తలు పాద యాత్రలు చేయాలని సూచించడం జరిగింది.

## రైతులకు యూరియా పంపిణీ చేసిన సర్పంచ్

రేపల్లె, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని రైతుల సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా పనిచేస్తుందని గ్రామ సర్పంచ్ యార్లగడ్డ లక్ష్మీ సోమశేఖర్ అన్నారు. శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు అనగాని సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు అనగాని శివప్రసాద్



సూచనల మేరకు వేజళవారిలంక గ్రామము లో రామాల యం దగ్గర రైతు సోదరులకు యూరియా పంపిణి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీ మాట్లాడుతూ తుఫాను ప్రభావం వల్ల నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని ఏ రైతు కూడా కూటమి ప్రభుత్వంలో నష్టపోకూడదని రైతులను ఆదుకునేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తుందన్నారు.యూరియా అందించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు అనగాని సత్య ప్రసాద్ కి, సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ అంజయ్య, మాజీ యంపిటిసి వెంకట రమణ, వార్డ్ మెంబెర్స్ వెంకటేశ్వర రావు, తెలుగు దేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, రైతు సోదరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హక్కుల సాధనకు కార్మికులు సంఘటిత పోరాటం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రాణాలను అర్పించి సాధించుకున్న కార్మికుల హక్కులను, చట్టాలను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ,ఎఐటియుసి నాయకులు బండారు శ్రీనివాసరావు లు పిలుపునిచ్చారు. ఎఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక ఎఐటియుసి కార్యాలయం వద్ద ఎఐటియుసి పతాకాన్ని బండారు శ్రీనివాసరావు ఎగురవ శారు. అనంతరం బాలాజీ,శ్రీనివాసరావులు మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న ముంబై నగరంలో ఆవిర్భవించిన ఎఐటియుసి భారతదే శానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పోరా టిన ఎకైక కార్మిక సంఘం ఎఐటియుసి అని అన్నారు. ప్రాణాలను అర్పించి సాధించుకున్న గం 8 ల పని దినాలు,కార్మిక చట్టాలను సాధించుకొను



టలో వీరోచిత పోరాటాలను నిర్వహించిద న్నారు. కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న 44 చట్టాలలో 29 చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దు చేసి కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ తీసుకువచ్చిదని బాలాజీ, శ్రీనివాసరావులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు కె.సత్య నారాయణ, రాజుద్దీన్,చేనేత కార్మిక సంఘం నాయకులు కె.పార్థసారథి, ఎఐవైఎఫ్ నాయకులు వి.శ్రీనివాసరావు, ఓబులశెట్టి రమేష్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతికి ఘన నివాళి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: భారతదేశ ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మహా వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని నిజాంపట్నం ఎస్సై కందుల తిరుపతిరావు తెలియజేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు శుక్రవారం నిజాంపట్నం ఎస్సీ,బీసీ రెసిడెన్స్ పాఠశాలల విద్యార్థులతో రాష్ట్రీయ ఏక్తా దివాస్ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో భాగంగా రేపల్లె మరియు నిజాంపట్నం ప్రధాన రహదారిపై విద్యార్థులతో రెండు కిలోమీటర్ల వరకు రన్నింగ్ నిర్వహించారు. ఈ సందర్భముగా ఎస్సై మాట్లాడుతూ ఆధునిక భారతదేశ తొలి హెూం మంత్రి, రూప శిల్ప ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## పందులను అడవులకు తరలిస్తాం

రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణంలో నివాసాల మధ్య, రోడ్ల వెంట సంచరించే పందులను పట్టి అడవులకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లు మునిసిపల్ కమీషనర్ కె. సాంబశివరావు పందుల యజమానులకు తెలియచేశారు. మునిసిపల్ కార్యాలయంలో శుక్రవారం పందుల యజమానులతో మునిసిపల్, పోలీస్ అధికారులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రెండు రోజులలో పందులను బయట తిరగకుండా కట్టడి చేసుకోవాలని, లేనియెడల నెల్లూరు నుండి పందులను పట్టేవారిని పిలిపించి, బయట తిరిగే పందులను పట్టి అడవులకు పంపటం జరుగుతుందని పందుల యజమానులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పందుల యజమానులు,శానిటరి ఇన్స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు,శానిటేషన్ సెక్రటరీలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## వల్లబాయ్ పటేల్ ఆశయ సాధనకు కృషి చేయాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: భారతదేశంలో విడివిడిగా వున్న సంస్థానాలను స్వాతంత్ర్యానంతరం ఒకటిగా చేసేందుకు అవిరాళంగా కృషి చేసిన నాయకుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఏక్తా దివాస్ యూనిటీ సందర్భముగా రేపల్లె పట్టణం లో 2 కె ఏం రన్ నిర్వహించినారు. ఈ సందర్భంగా డి ఎస్ పి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చాక భారతదేశానికి మొట్టమొదటి హెూం మంత్రిగా సేవలందించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ రక్షణ, సమగ్రత కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు, నాయకులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా ఏక్తా దివస్ గా జరుపుకుంటామని, విశాల భారతావనిని ఏకతాటిపై నడిపించిన వల్లభా య్ పటేల్ జీవితం ఆదర్శప్రాయమన్నారు. కార్యక్రమంలో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జునరావు, పోలీస్ సిబ్బంది యువత తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన శివకుమార్

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం యాజలి హైస్కూల్ నిర్వహించనున్న 10 వ తరగతి పరీక్ష కేంద్రంను ప్రభుత్వ ఎగ్జామినేషన్స్ అసిస్టెంట్ కమిషనర్ కె.శివకుమార్ శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా తరగతి



గదులు, ప్రాంగణం,పరిక్ష కేంద్రాలలో కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు సుగుణమణి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం
BAPATLA బాపట్ల

# వృద్ధాశ్రమంలో పిడతల విజయ్‌కుమార్‌రెడ్డి జయంతి



గిద్దలూరు మేజర్ న్యూస్ గిద్దలూరు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నేత, కీర్తి శేషులు పిడతల విజయ్‌కుమార్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని ఈరోజు సంజీవిని ఆనాద వృద్ధాశ్రమం (పి.ఆర్. కాలనీ, గిద్దలూరు, ప్రకాశం జిల్లా) లో ఒక విశేషమైన సేవా కార్యక్రమం జరిగింది. ప్రజా సేవకు ప్రతీకగా నిలిచిన పిడతల విజయ్‌కుమార్ రెడ్డి రాజకీయ నాయకుడిగానే కాక, ఒక మానవతావాది, ప్రజలకు అండగా నిలిచిన ఆదర్శవంతుడు. ఆయన గిద్దలూరు ప్రాంత అభివృద్ధికి చేసిన కృషి, బలహీన వర్గాల పట్ల చూపిన కరుణ ఇంకా ప్రజల మదిలో సజీవంగా ఉంది. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలోని 25 మంది వృద్ధులకు, అనాథ పిల్లలకు ప్రత్యేక శాకాహార భోజనం, పండ్లు, ఒక మిక్సీ మరియు దుప్పట్లు పంపిణీ చేయబడింది. వృద్ధులు, అనాధలు సంతోషంతో కళకళలాడారు. ఈ కార్యక్రమాన్ని వివేకానంద విద్యాసంస్థల యాజమాన్యం , వివేకానంద డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఆర్. పోలిరెడ్డి, సిబ్బందితో కలిసి, మరియు వివేకానంద జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ ఎం. మురళీకృష్ణ , సిబ్బందితో కలిసి నిర్వహించారు. ప్రొఫెసర్ ఆర్. పోలిరెడ్డి మాట్లాడుతూ –“ఇది పిడతల విజయ్‌కుమార్ రెడ్డి కి నిజమైన గౌరవం. “ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మంచితనాన్ని గుర్తు చేస్తాయి. ప్రిన్సిపల్ ఎం. మురళీకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇది పిడతల విజయ్‌కుమార్ రెడ్డి %అ%జయంతికి అత్యంత అర్థవంతమైన నివాళి. ఆయన చూపిన సేవా మార్గంలో నడవడం మా అందరి బాధ్యత.” అన్నారు. ఆయన ఆత్మ ఈ సేవా కార్యక్రమం చూసి ఆనందిస్తుందని మేము నమ్ముతున్నాం. ప్రజల పట్ల ఆయన చూపిన ప్రేమ, శ్రద్ధ మన అందరికీ మార్గదర్శకం.” అన్నారు. సంజీవిని వృద్ధాశ్రమం డైరెక్టర్ ఓ. రాజశేఖర్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మా వృద్ధాశ్రమంలో ఉన్న పెద్దలకు, పిల్లలకు జీవనోపాధిగా, ప్రేమగా నిలుస్తాయి. ఇంత అర్థవంతమైన కార్యక్రమం నిర్వహించిన వివేకానంద విద్యాసంస్థల యాజమాన్యంకు ,కాలేజీ ప్రిన్సిపాళ్ళకు, సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు.” తెలియజేసారు. వృద్ధులు మరియు అనాథ పిల్లలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, “మా గురించి మర్చిపోకుండా ప్రేమతో గుర్తు చేసుకోవడం దేవుని దయ. ఈ రోజు మా జీవితంలో మరచిపోలేని రోజు,” అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పిడతల కుంటుంబ అభిమానులు, శ్రేయోభిలాషులు బంధు మిత్రులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పిడతల విజయ్‌కుమార్ రెడ్డి సేవాస్ఫూర్తి మళ్లీ సజీవమై, ఆయన జయంతి రోజున గిద్దలూరు ప్రజల హృదయాల్లో కొత్త కాంతి నింపింది.

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



టంగుటూరు, మేజర్‌న్యూస్: ప్రజల సంక్షేమమే ప్రభుత్వ అధ్యయమని మండల టిడిపి అధ్యక్షులు చదలవాడ చంద్రశేఖర్, టంగుటూరు మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు పేర్కొన్నారు. మండలంలోని అనంతవరం ఎస్టీ కాలనీలో మొంథా నిరాస్రులైన యానాది సామాజిక వర్గానికి సరుకులు నగదు పంపిణీ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్, జయంత్ బాబు మాట్లాడుతూ మొంథా తుపానును రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొని రాష్ట్ర ప్రజలకు ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా ముందస్తుగా అన్ని చర్యలు చేపట్టిందని తెలిపారు. మండలంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి అవసరమైన ఆహార సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎస్టీ కాలనీలో భవిష్యత్తులో తుఫాన్‌కి ఎలాంటి ఇబ్బంది కలగకుండా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన దళిత వర్గాల వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సహకారంతో గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. గ్రామ ప్రజలకు ఎప్పుడు ఏ అవసరం ఉన్నా తాము అందుబాటులో ఉంటామని చదవాడ చంద్రశేఖర్, బెల్లం జయంతి బాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామం ఉపసర్పంచ్ కసుకుర్తి భాస్కర్ అధ్యక్షత వహించుగా, టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, టంగుటూరు టిడిపి నాయకులు మక్కిన కోటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన బుర్రా



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని వీరేపల్లి ఎస్టి కాలనీలో తుఫాన్ కారణంగా రోడ్డు కొట్టుకుని పో యి రాకపోకలకు ఇబ్బంది ఉన్న రోడ్డను కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుర్రా మధు సూదన్ యాదవ్ శుక్రవారం పరిశీలి ంచారు. ఈ సందర్భంగా ఆయన పంచాయ తీరాజ్ ఏఈతో ఫోన్‌లో మాట్లాడి రోడ్డును త్వరగా వేయించాలని కోరారు. మీరు త్వరగా రోడ్డు వేయించకపోతే నా సొంత నిధులతో రోడ్డు వేయిస్తానని చెప్పారు. అనంతరం ఎస్టి కాలనీలో 30 కుటుంబాలకు నిత్యవసర సరు కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మం డల పార్టీ అధ్యక్షుడు నన్నం పోతురాజు, గంగిరెడ్డి, చీమల రాజా, తలపనేని గోపి, వెలి చెర్ల ధనకోటి, చంద్రశేఖర్, పాలవెల్లి అమర్నాథ్ రెడ్డి, అమ్మనబ్రోలు బ్రహ్మయ్య, తాడికొండ వెంకట్రావు, కోటు కోటయ్య, మానం సుబ్బారావు, అలూరి మధు, దస్తగిరి, వైస్ ప్రెసిడెంట్ పొట్టేళ్ల మాల్యాద్రి, చౌటురి జాన్, శేషయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, నారాయణ, ధనుంజయ, ముసలయ్య, మధు, శ్రీను, మాల్యాద్రి, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వృద్ధురాలికి బియ్యం పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం లంకకాల్వ కట్టపై ఉంటున్న ఒక వృద్ధ మహిళకు 10 కేజీలు బియ్యంను ఫౌండేషన్ ప్రెసిడెంట్ పఠాన్ అహ్మద్ బాష శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో,హైదరాబాద్ సుభాని, షేక్ ఇబ్రహీం, షబ్బీర్,తాడికొండ వెంకట్,కట్టా శ్యాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## భైరవకోనలో భక్తుల పూజలు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రం భైరవకోనలో శుక్రవారం కార్తీకమాసం సందర్భంగా పలువురు భక్తులు పూజలు చేశారు. ఈ సందర్భంగా మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణ తెలుగుయువత అధ్యక్షుడు తోటచిన్నా దంపతులు భక్తులు పూజల్లో పాల్గొని అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఇటీవల మొంథా తుఫాన్ కారణంగా భైరవకోన జలపాతం ఉధృతంగా ప్రవహిస్తున్నందున దేవస్థానం ఇఓ వంశీకృష్ణారెడ్డి, స్థానిక యస్ఐ వెంకటేశ్వరనాయక్ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకుని భక్తులను పర్యాటకులను కేవలం జలపాతం వద్ద కిందతొట్టి వరకు అనుమతి ఇచ్చి ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకుల బృందం, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## నిత్యావసర సరుకులు పంపిణీ

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు చేయూత ఇవ్వాలని ప్రభుత్వం అందించిన నిత్యావసర సరుకులు శుక్రవారం మండలంలోని బోయమడుగుల పంచాయతీ పిల్లిపల్లె గ్రామానికి చెందిన బొమ్ము మరియమ్మ అనే బాధితురాలుకు టీడీపీ క్లస్టర్ ఇంచార్జి కె.వెంకటకొండయ్య, నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు సమస్యల పరిష్కారం లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం పనిచేస్తున్నట్లు అందులో భాగంగా తుఫాన్ కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు భరోసా కల్పించి అండగా ఉండాలని నిత్యావసర సరుకులు అందజేసినట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్వో మాలకొండయ్య, నాయకులు కె.వెంకటకొండయ్య, వై.రమణారెడ్డి, తిరుపతిరెడ్డి, గంగిపోగు జాన్, డి.ఆరోన్, విఆర్ఏ గురవయ్య తదితరులు ఉన్నారు.



## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

బాపట్ల, మేజర్‌న్యూస్: భారత ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం పురపాలక సంఘ కార్యాలయము నందు ఆయన చిత్ర పటానికి కమీషనర్ జి.రఘునాథ రెడ్డి పూలమాలలతో ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ దేశ ఐక్యతకు కృషిచేసిన వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, దేశ తొలి హెూంమంత్రిగా, ఉప ప్రధానిగా విశేష సేవలు అందించారని,ధృడమైన సంకల్పం, అచంచల నాయకత్వం ఆయన సొంతం అని కొనియాడారు. జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ అందించిన సేవలను స్మరించుకుందామని హితవు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మేనేజర్ పి.లక్ష్మయ్య,రెవిన్యూ ఇన్స్పెక్టర్ షేక్. ఇమామ్,సర్వేయర్ పి.మాధవి మరియు పురపాలక సంఘ సిబ్బంది ఉన్నారు.



## పేదలకు అండగా ఉంటా: త్రినేత్రం, సుబ్బుయాదవ్

వేటపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా వేటపాలెం మండలం రామాపురం కృపా నగర్ లో తుఫాన్ ప్రభావంతో జీవనం గడవక ఇబ్బందులు పడుతున్న 30 మంది పేద కుటుంబాలకు చీరాలకు చెందిన త్రినేత్రం మొబైల్స్ అధినేత సుబ్బుయాదవ్ నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. పేదల ప్రజలకు తోచిన సహాయం చేస్తూ నిత్యం అండగా ఉంటానని సుబ్బుయాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో త్రినేత్రం మొబైల్స్ అధినేత సుబ్బు యాదవ్, తెలుగుదేశం నాయకులు గవిని వెంకటేశ్వర్లు, రామాపురం సొసైటీ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేశ్వర్లు, షేక్ అహ్మద్, షేక్ బాషా, కొమ్మనబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.



## తుపాను బాధితులకు బియ్యం, సరుకులు

కర్లపాలెం,మేజర్ న్యూస్.కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో తుపాను బాధితులకు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశామని టీడీపీ సీనియర్ నాయకులు మాడా శ్రీనివాసరావు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు తుపాను బాధితులకు వెంటనే సాయం చేయాలనే తపన,స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు ఆదేశాలతో బియ్యం, నిత్యావసర వస్తువులను శుక్రవారం పంపిణీ చేశామన్నారు. కూటమి ప్రభుత్వంలోనే అందరికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ,జనసేన పార్టీల గ్రామ పార్టీ అధ్యక్షులు మునిపల్లే చిన్న,గరిగంటి శ్రీనివాసరావు, నర్రావుల వీరబ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు

## శివాజీ ఫౌండేషన్ ఏడు కుటుంబాలకు చేయూత



కర్లపాలెం,మేజర్‌న్యూస్: శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ బాపట్ల ఆధ్వర్యంలో, కర్లపాలెం మండలం కొత్త నందాయపాలెంలో మొంతా తుఫాను బాధితులు 7 కుటుంబాల వారికి10 కేజీల బియ్యం ఫౌండేషన్ అధ్యక్షుడు పెనుమెత్స శివాజీ రాజు అందజేశారు. ఈ సందర్భంగా తుపాను బాధితులకు ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అక్కల ప్రభాకర్ రెడ్డి, శవనం శ్రీనివాసరెడ్డి, పొన్నూరు చిరంజీవి పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా పని చేయాలి

సూర్య ప్రతినిధి బాపట్ల



ప్రభుత్వ ఆలోచనలకు తగినట్టుగా ఉద్యోగులు బాధ్యతతో విధులు నిర్వహించాలని జూన్-3, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు టి.కస్తూరి బాయ్ తెలిపారు. జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల శాఖ అధికారి కార్యాలయాన్ని శుక్రవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో ఉద్యోగుల హాజరు పట్టిక, పలు దస్త్రాలను ఆమె పరిశీలించి సంతకాలు చేశారు.ప్రభుత్వం ఆశించిన మాదిరిగా మీరంతా చిత్తశుద్ధితో పనిచేయాలని ప్రాంతీయ సంయుక్త సంచాలకులు చెప్పారు. సమాచార పౌర సంబంధాల శాఖ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేయాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలన్నారు. జిల్లా పరిపాలన వ్యవస్థకు అనుబంధంగా పని చేయాల్సిన బాధ్యత సమాచారం శాఖపై ఉందన్నారు సిబ్బంది అందరూ కార్యాలయపు సమయాపాలనను తప్పక పాటించాలని ప్రాంతీయ సంయుక్త సంచాలకులు చెప్పారు. కార్యాలయమునకు వచ్చే ఉత్తర ప్రత్యుత్తరముల సమాచారం సకాలంలో అందించాలన్నారు. ప్రభుత్వ కార్యకలాపాలకు ఎటువంటి అంతరాయం కలగకుండా సిబ్బంది పని చేయాలన్నారు. సిబ్బంది అందరూ అధికారి సూచనల మేరకు సంతోషకరమైన వాతావరణంలో పని చేసి, వారి నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల అధికారి పి వెంకట్రమణ, జిల్లా పౌర సంబంధాల అధికారి టి మోహన్ రాజు, సహాయ కార్యనిర్వాహక సమాచార ఇంజనీరు షేక్ మస్తాన్ మరియు సిబ్బంది అందరూ పాల్గొన్నారు.



## పునరావాస బాధితులకు దుప్పట్లు పంపిణీ

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పి.తక్కెళ్ళపాడు గ్రామ సచివాలయంలో శుక్రవారం జరిగిన ఒక కార్యక్రమంలో 11 మంది పునరావాస బాధితులకు జిల్లా టిడిపి నాయకులు కుంచాల రాజు దుప్పట్లు, బియ్యం, కూరగాయలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ స్ఫూర్తితో తాను పేద వర్గాలకు ఈ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు దాత జిల్లా టిడిపి నాయకులు కుంచాల రాజు పేర్కొన్నారు. అంతక మునుపు సంతనూతలపాడు హైస్కూల్లో 45 మంది పునరావాస బాధితులకు టిడిపి నేత రాజు దుప్పట్లు నిత్యవసర సరుకులను అందించి పలువురు మన్నలను పొందారు. తక్కెళ్ళపాడు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సచివాలయం కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి, గ్రామ నాయకులు బొడ్డపాటి చలపతిరావు, మక్కెన రాజు, లక్ష్మీనారాయణ, కృష్ణ, సర్వేపల్లి శ్రీను, దాసరి విజయ్, గోరంట్ల చిరంజీవి, ప్రేముల వందనం, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఏపీ స్టేట్ లెప్ట్ రా సొసైటీ వారి సేవలు అభినందనీయం

బాపట్ల, మేజర్‌న్యూస్: ఇటీవల కురిసిన భారీ వర్షాలు మరియు మొంతా తుఫాన్ ప్రభావం వలన ఆశ్రయం కోల్పోయిన బేతనీ కాలనీ లోని కుష్టి వ్యాధిగ్రస్తులకు ఏపీ స్టేట్ లెప్ట్ రా సొసైటీ వారి సహకారంతో బ్రెడ్ బిస్కెట్ ప్యాకెట్స్ వాటర్ బాటిల్స్ పాల ప్యాకెట్లను కాలనీలోని 135 మంది కుష్టి వ్యాధిగ్రస్తులకు బాపట్ల మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా అందజేసి ఉన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ లెప్ట్ రా సొసైటీ వారీ సేవలు అభినందనీయమని వ్యాధిగ్రస్తులకు ఈ విధంగా సేవలు చేయటం చాలా గొప్ప విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ కృష్ణారెడ్డి మరియు సచివాలయ సిబ్బంది కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రక్షిత మంచినీటి ట్యాంకు నీటిని పరిశీలన



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తుమాడు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రక్షిత మంచినీటి ట్యాంకును ఆ గ్రామ ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ మంచినీటిని ట్యాంకును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అందరూ వేలకు ఒక వారం రోజుల వరకు ప్రతి రోజు పరీక్షలు చేసుకోవాలన్నారు. నీటి వదిలిన తర్వాత ఒరిజినల్ గా పట్టిన నీటిని ఆర్సి చేయండి వాటర్ ప్యూర్ ను అయితే ఆ ఏరియా వస్తుందని జాగ్రత్తలు చూడాలని ఆ గ్రామాల్లో ఉన్న ప్రజలకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు అయినప్పటికీ 15 రోజులు ఒక్కసారి వాటర్ ట్యాంకును కోరినేషన్ తప్పనిసరిగా చేయించాలని బ్లీచింగ్ పౌడర్ తప్పనిసరిగా వాడాలని సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం తుఫాన్ కారణంగా ట్యాంకుల్లో చెరువుల్లో కొత్తనీరు చేరడం వల్ల వాటిని తాగడం వల్ల రోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి కాబట్టి ముందు జాగ్రత్త కోసం కాచి చల్లార్చినా నీరు తాగితే ఆరోగ్యానికి ఎంతో మంచిదని గ్రామంలో ఉన్న ప్రజలకు సూచనలు ఇవ్వడం జరిగిందని ఇంజనీరింగ్ అసిస్టెంట్ షరీఫ్ ఈ సందర్భంగా తెలిపారు.

## మొంథా తుఫాన్ బాధితులకు సరుకులు పంపిణీ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: గత మూడు రోజుల నుంచి కురిసిన తుఫాన్ ప్రభావంతో ఈ మండలంలో వావిలేటిపాడు పైడిపాడు గ్రామాలకు బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మండల టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన వావిలేటిపాడు పైడిపాడు గ్రామాలలో బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వావిలేటి పాడులో 13 మంది కుటుంబాలకు 25 కేజీల బియ్యం, కిలో పంచదార, కిలో కందిపప్పు, కేజీ బంగాళదుంపలు, కేజీ ఉల్లిపాయలుతోపాటు ప్రతి కుటుంబానికి మూడు వేల రూపాయలు నగదును కూడా ఈ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మండల టిడిపి కన్వీనర్ బి.రవీంద్రబాబు తెలిపారు. అదే మాదిరిగా పైడిపాడు గ్రామంలో ఎనిమిది కుటుంబాలకు ఇటువంటి సరుకులు పంపిణీ చేయడం జరిగిందని మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో పి.మురళి, ఎంపీడీవో ఎంవి రమణ మూర్తి, టిడిపి గ్రామ నాయకులు ఎన్.సోమయ్య, బత్తిన పూర్ణచంద్ర, బత్తిన కృష్ణారావు పాల్గొన్నారు.



## మాస్ డ్రైవ్‌గా శానిటేషన్, క్లోరినేషన్

కొమరోలు, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు, సచివాలయాల పరిధిలో స్థానిక ఎంపీడీవో యస్ సత్యం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మాస్ డ్రైవ్‌గా సూపర్ శానిటేషన్, క్లోరినేషన్ కార్యక్రమాన్ని శుక్రవారం డిప్యూటీ ఎంపీడీవో జెసిహెచ్ చెన్నారావు, పంచాయతీ కార్యదర్శులతో కలసి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తుఫాను కారణంగా ఆయా గ్రామ పంచాయతీలలో నెలకొన్న పారిశుద్ధ్య లోపాన్ని సరిదిద్దే ప్రయత్నంలో భాగంగా, ఎక్కడైతే మురికి కాలువలు నీటి కుంటలు ఎక్కువగా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయో, అక్కడ పారిశుధ్య లోపం రాకుండా వెంటనే పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ్య కార్మికుల ద్వారా బ్లీచింగ్ చల్లించి సూపర్ శానిటేషన్ కార్యక్రమాన్ని సామూహికంగా చేపట్టడం జరిగింది. అలాగే గ్రామపంచాయతీలలో అమలు జరుగుతున్న రక్షిత మంచినీటి పథకం లో భాగంగా ఓహెచ్ఎస్ఆర్, జిఎల్ఎస్ఆర్ ట్యాంకులను శుభ్రపరచడం నీటిని ఎక్కించి క్లోరినేషన్ చేసి, సురక్షిత మంచినీరు అందించడానికి సూపర్ క్లోరినేషన్ కార్యక్రమాన్ని కూడా సామూహికంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో గ్రేడ్ వన్ సెక్రటరీ బ్రహ్మయ్య, పంచాయతీకార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణను రద్దు చేయాలి



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: మాల మహానాడు జాతీయ నాయకులు ఆర్ ఎస్ రత్నాకర్ శుక్రవారం బాపట్ల పట్టణంలోని సాయిప్యాలెస్ కాన్ఫరెన్స్ హాలు లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో అయన మాట్లాడుతూప్రధాని మోడీ, బీజేపీ, ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యత పై దేశవ్యాప్త కుట్ర చేశారని ఇదిదేశ చరిత్రలోనే అతి పెద్ద రాజకీయ కుట్ర అవుతుందని మండిపడ్డారు. మోడీ దేశంలో అందరికన్నా ముందుగా ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రం లో చేయడం, దాన్ని కర్ణాటక కాంగ్రెస్ సర్కార్ ఫాలో అవ్వడం, దేనికి నిదర్శనమని తీవ్రంగా మండిపడ్డారు. రాహుల్ గాంధీకి ఇదంతా తెలిసే జరుగుతుందా అనిఎస్సీ వర్గీకరణ అనేది సామాజిక న్యాయం అని డప్పు కొట్టుకునే రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని అన్నారు.నిజానికి ఎస్సీ వర్గీకరణ వల్ల వందలో నలుగురికీ మాత్రం లాభం జరుగుతోందని ఈ వందలో నలుగురికి ఇచ్చే ఈ ఫలాలను దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు మోడీ ఎలా పంచుతారని అలాగే ఈ నాలుగు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతాని ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నిస్తూన్నానని అన్నారు. మాల సోదరులందరూ శాంతియుత పోరాటానికి సిద్ధం కావాలని నేషనల్ ప్రెసిడెంట్ ఫర్ మాల మహానాడు అండ్ రాక్స్ అధినేత ఆర్ ఎస్ రత్నాకర్ పిలుపు నిచ్చారు. మేడికొండ సుబ్బ య్య, తానికొండ ఆనందబాబు, చింత సురేష్ బాబు, బండి కళ్ళ రవిబాబు, సక్కి ప్రభంజన్, సక్కి సంజీవ్, బల్లెం లక్ష్మణ్, కననపర్తి రాజారావు, నెల్లి సూరిబాబు, కనికెళ్ల నాని తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పోలీస్ అమరవీరుల వారోత్సవాలు

చీరాల, మేజర్‌న్యూస్: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా బాపట్ల జిల్లా చీరాలలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక సెయింట్ మార్క్ లూథరన్ చర్చి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరం లో స్థానిక యువత,పోలీసులు,బి ఆర్కే న్యూస్ రిపోర్టర్ దిలీప్ కుమార్ పాల్గొని రక్తదానం చేశారు. సిఐలు సుబ్బారావు, నాగభూషణం, శేషగిరిరావు ఎస్సై రాజ్యలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.విధి నిర్వహణ లో ప్రాణాలను కోల్పోయిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఏడాది అక్టోబర్ 21 తేదీ నుండి 31 వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను నిర్వహించుకుకోవడం జరుగుతుందని చీరాలలో డీఎస్పీ ఎండీ మొయిన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని పోలీసులు తెలిపారు.




## పెళ్లికూతురు కుటుంబాన్ని వాగు దాటించినా అధికారులు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పాలేటి పాడు గ్రామపంచాయతీలో పరిధిలో ఉన్న సాదు వారి పాలెం గ్రామానికి చెందిన యువతులకు వివాహం చేసుకునేందుకు సింగరాయకొండ మండలం పాత సింగరాయకొండ లక్ష్మీ నరసింహస్వామి ఆలయముకు పెళ్లికూతురు కుటుంబము శుక్రవారం వివాహం నిర్ణయించారు. అయితే పెళ్లికూతురు కుటుంబం ఈ గ్రామం నుంచి పెళ్లిపందిరికి వెళ్ళుటకు మూసి నది నుంచి వాగు ఉద్రేకతో ఉప్పొంగుతో పోయే మార్గం లేకుండా పోయింది దీంతో పెళ్లికూతురు కుటుంబం అనుకున్న ముహూర్తం ఈ పెళ్లి చేయగలుగుతామా లేదా అంటూ పెళ్లికూతురు కుటుంబం సభ్యులు ఆందోళన చెందారు. దీంతో ఏమి చేయలేక ఈ విషయాన్ని అధికారులకు సమాచారం అందించారు. దీంతో అధికారులు స్పందించి జెసిబి సహాయంతో పెళ్లికూతురుతో సహా వారి కుటుంబం జెసిబిలో ఎక్కించి అనుకున్న ముహూర్తానికి వాగు దాటించి పెళ్లి పందిరికి చేర్చినారు. అయితే మునినది వాగు ఆగకపోవడంతో రాకపోకలు కూడా ఈ రహదారి జలదిగ్బంధంతో మారింది. ఏది ఏమైనప్పటికీ అధికారులు సహకారంతో తమ కూతురు వివాహానికి జెసిబి సహకారం ఇచ్చిన అధికారులకు పెళ్లికూతురు కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



## కిట్స్‌లో ఘనంగా జాతీయ ఏకతా దినోత్సవం

మార్కాపురం, మేజర్‌న్యూస్:సర్దార్ వల్లభభాయ్‌పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఏకతా దినోత్సవాన్ని కృష్ణ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్‌లో ఘనంగా నిర్వహించారు. డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం ఆడిటోరియం, సీ–బ్లాక్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. వి.కృష్ణ రెడ్డి ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ పి.వి.అనిల్ కుమార్‌లి సమన్వయం చేశారు. విద్యార్థులు సర్దార్ పటేల్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించారు. అనంతరం ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు సర్దార్ పటేల్ జీవిత చరిత్ర, దేశ సమైక్యత కోసం ఆయన చేసిన కృషిపై ఆసక్తికర ప్రసంగాలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. వి.కృష్ణ రెడ్డి మాట్లాడుతూ “సర్దార్ పటేల్ భారత ఐక్యతకు చిహ్నం. ఆయన నాయకత్వం, క్రమశిక్షణ ప్రతి యువకుడు అనుసరించాల్సిన ఆదర్శాలు” అని అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, వివిధ విభాగాల హెచ్‌ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల ఉత్సాహభరిత పాల్గొనికతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## చిన్నగుడిపాడులో పారిశుధ్య పనులు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్నగుడిపాడు సచివాలయం పరిధిలో పారిశుధ్య కార్యక్రమం ప్రభుత్వ స్కూల్లో గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని వీధులు అన్ని బ్లీచింగ్ చెల్లించడం జరిగింది అన్నారు. గ్రామంలో మురికి కాలువలలో పూడికతీత పనులు చేయించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వల్లభనేని పవన్ కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ టి.రామయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ కాకర్ల ధర్మారావు, వడ్డెల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఏక్తా దివస్ వేడుకలు






కనిగిరి, మేజర్‌న్యూస్: జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్, సీఐ ఖాజావలి, కనిగిరి, హెచ్‌ఎమ్‌పాడు, పీసిపల్లి ఎస్సైలు టి.శ్రీరామ్, కె.మాధవరావు, కోటయ్య, సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి పట్టణంలో 2 కి.మీ. ఐక్యత కోసం పరుగు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. అనంతరం దేశ సమైక్యత గురించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సంధర్భంగా డిఎస్పీ సాయి ఈశ్వర్ యస్వంత్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని సందర్భంగా జాతీయ సమైక్యత, ఐక్యత సందేశాన్ని ప్రజలలో ప్రచారం చేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. సర్ధార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రమణారెడ్డి, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్, ఆక్స్‌ఫర్డ్ కళాశాల, పాఠశాలకు చెందిన సిబ్బంది, ఇంటిగ్రేటెడ్ హాస్టల్ విద్యార్థులు, సిబ్బంది, ఖో ఖో బాలికల జట్టు క్రీడాకారులు, ఎన్జీఓ సిబ్బంది, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

# తుపాను కారణంగా 27వేల బాతులు మృతి

**రూ.20 లక్షలు ఆర్థికంగా నష్టపోయాం**

**ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్యే, జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారికి వినతులు**

చీమకుర్తి,మేజరన్యూస్: పట్టణానికి చెందిన ఎస్టీ ఎరుకల కులానికి చెందిన పేరం లక్ష్మి భర్త బాబు, దేవరకొండ విజయమ్మ భర్త నాగయ్య, దేవరకొండ నాగేంద్రం భర్త రామకృష్ణ గిరిజన కుటుంబాలు మొంథా తుఫాన్ వరదల కారణంగా సంతనూతలపాడు చెరువు అలుగు క్రింద వరదల్లో చిక్కుకొని సుమారు 27వేల బాతు పిల్లలు చనిపోయినాయి. వాటి విలువ దాదాపు 20 లక్షల రూపాయలు ఆర్థికంగా నష్టం జరిగింది. శుక్రవారం సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బిన్. విజయ్‌కుమార్, ప్రకాశం జిల్లా పశువర్ధ శాఖ



జిల్లా అధికారి ఎన్.వెంకటేశ్వరావుని కలసి మొంథా తుఫాన్ కారణంగా చనిపోయిన బాతు పిల్లల వివరాలను వివరించారు. వారికి వినతి పత్రం అందించారు. గిరిజన కుటుంబాలు ఇంత పెద్ద నష్టం జరగటం వలన రోడ్డును పడ్డారు. తమరు ప్రభుత్వ నిధుల ద్వారా ఈ గిరిజన కుటుంబాలను ఆదుకోవాలని కోరినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరదల వలన నష్టపోయిన గిరిజన కుటుంబాలను ఆదుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎరుకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు పేరం శ్రీనివాసరావు, టీడీపీ పార్టీ సంతనూతలపాడు నియోజవర్గ ఎస్టి సెల్ అధ్యక్షులు కట్టా రమణయ్య,ఏకలవ్య యూత్ అధ్యక్షులు పాలపర్తి శ్రీకాంత్,గిరిజన నాయకులు దేవరకొండ దుర్గారావు,కట్టా అంజయ్య, దేవరకొండ తిరుపతయ్య, పేరం నాగయ్య, పాలపర్తి వెంకటేశ్వర్లు, కట్టా కుమారి, పాలపర్తి వెంకాయమ్మ, దేవరకొండ మల్లయ్య దేవరకొండ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: సర్పంచ్

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఇటీవల తుఫాను కారణంగా గ్రామంలో నీరు నిలిచిపోవడంతో దోమలు వ్యాప్తి చెందడం జరుగుతుందని గ్రామంలో శుక్రవారం సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం ఆధ్వర్యంలో శానిటేషన్ పనులను చేయించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గుంటల వద్ద చేయించారు ఈ సందర్భంగా గ్రామంలోని గుంటల వద్ద నీటి నిల్వ ఉన్న ప్రాంతాల వద్ద బ్లీచింగ్ చల్లించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామ ప్రజలు అందరినీ అప్రమత్తం చేశామని అలానే ఎప్పటికప్పుడు గ్రామంలో శానిటేషన్ చేయించడం జరిగిందని అన్నారు. ప్రజలందరూ నీటి నిలువలో ఉంచుకోకుండా ఎప్పటికప్పుడు వారి ఇంటి పరిసరాలను శుభ్రం చేసుకోవాలని శుభ్రం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరూ శానిటేషన్ పనులు చేసేందుకు సహకరిస్తున్నారని అన్నారు. సర్పంచ్, సచివాలయ సిబ్బంది అందరూ నిరంతరం తుఫాను సమయంలో ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూశారని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్‌కి



సచివాలయ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నాసర్ వలి, వెటర్నరీ సిబ్బంది నాలి వెంకటేశ్వర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రామ్మోహన్ రెడ్డి, వార్డు సభ్యులు కటికల అశోక్, వెన్న వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఉపాస్‌లో మహిళను పరామర్శించిన మాజీ మంత్రి సురేష్

ఒంగోలు, మేజర్‌న్యూస్: టంగుటూరు మండలం కొనిజేడు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సిపి నాయకులు దాసరి సునీల్ కుమార్ తల్లి భూదేవి ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతూ ఒంగోలులోని ఉపాస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, కొండేపి వైసిపి ఇన్చార్జ్ ఆదిమూలపు సురేష్ శుక్రవారం ఆసుపత్రిలో ఆమెను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. మాజీ మంత్రి సురేష్ వెంట కొణిజేడు గ్రామ మాజీ ఎంపీటీసీ ఈద వెంకటరెడ్డి, గ్రామ వైసిపి కార్యకర్తలు గున్నపునేని వెంకటరెడ్డి, వీరయ్య, తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు చందలూరు



దర్శి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో అండర్ 17 బాలుర హ్యాండ్ బాల్ ఎంపికలు ఎ.బి.ఎం జూనియర్ కాలేజ్ ఆవరణలో జిల్లాస్థాయి ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికలో చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎం.ప్రేమ్‌కుమార్ ఎంపికైనాడు. 3నుండి 5 వరకు తెనాలి నందు జరుగు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటాడు. క్రీడాకారుడుని ప్రధానోపాధ్యాయులు జి.గురుప్రసాద్ వ్యాయామ ఉపాధ్యాయులు వి.ఆంజనేయులు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యాకమిటీ చైర్మన్ పి.బాల నరసింహులు అభినందించారు.

## ప్రకాశం జిల్లాలో సంఘాన్ని బలోపేతం చేయాలి

**ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాడాలి**

**ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర నేతలు పిలుపు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేర్ సూర్యనారాయణ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రకాశం జిల్లా కార్యవర్గ సమావేశం ఒంగోలులోని హైదరి ఆఫీసర్స్ క్లబ్ ఆవరణలో జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి స్టేట్ అబ్జర్వర్‌గా ఎన్. లక్ష్మీపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. రాజ్ కుమార్‌లు ముఖ్య అతిథిలుగా హాజరైయ్యారు. ఈ సమావేశంలో అనుబంధ విభాగాలైన పెన్షనర్స్ విభాగం, మహిళా విభాగం, సచివాలయ విభాగం, నర్సెస్ విభాగాలను ప్రకాశం జిల్లాలో ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.అదే విధంగా ‘రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం’ కార్యక్రమాన్ని కొనసాగించాలని కూడా తీర్మానం చేసి ఉన్నారు. తదుపరి వివిధ ఉద్యోగ సమస్యలపై ఆర్థిక ఆర్థికేతర సమస్యలపై కూడా చర్చించారు.

## తుఫాను పురావాస కేంద్రంలో నిత్యవసర సరుకులు పంపిణీ

హనుమంతుడుపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చర్లపల్లి వాలి చర్ల పునరావాస కేంద్రాల్లోమొంతా తుఫాన్ నిర్వాసితులకు బియ్యం, నగదు పంపిణీ చేసిన హనుమంతునిపాడు మండల తాసిల్దారు, ఆర్ఐ, విఆర్ఓ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, వాలిచర్ల గ్రామా పార్టీ అధ్యక్షులు ఆలా బసవయ్య, దేవిరెడ్డి రాజారామిరెడ్డి, కూరాకు బాలనారాయణ, యర్రయ్య, కత్తి అబ్రహం, కందుల కృష్ణారెడ్డి, బాషా వీఆర్వో, నందనవనం గ్రామపార్టీ అధ్యక్షులు పెంచికల రామకృష్ణ, పెన్నా గురవయ్య, జనసేన అధ్యక్షులు ఆకుపాటి వెంకట్రావు, పరిష పోగు యేసయ్య, యస్‌కె కాసిం, శివ, గంధం ఆదినారాయణ, మారం రెడ్డి వెంకట్ రెడ్డి, పరిషపోగు భాస్కర్, గిద్ద వెంకటేశ్వర్లు, గిద్ద గరటయ్య, గ్రామ తెలుగుదేశంపార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాచవారిపాలెం మాదిగ పల్లెకు ప్రత్యేకకాలనీ ఏర్పాటు చేయాలి

## కలెక్టర్, ఎమ్మెల్యే బిఎన్ దృష్టికి సమస్యను తీసుకువెళ్లిన ఎంఎస్‌పిఎస్ ప్రతినిధి బృందం

ఒంగోలు, మేజర్‌న్యూస్: మద్దిపాడు మండలం గుండ్లకమ్మ నది పరివాహ ప్రాంతంలోని రాచవారిపాలెం మాదిగపల్లె, గుండ్లకమ్మ నదికి వరద పోటు వచ్చిన ప్రతిసారి ముంపునకు గురై, ఆకాలనీవాసులు తీవ్ర అగచాట్లు పడుతున్నారని ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ కలెక్టర్ ని కోరారు. శుక్రవారం రాచవారిపాలెం మాదిగ పల్లె కాలనీ వాసులతో పాటుగా సుజన్ మాదిగ ఒంగోలులోని ప్రకాశం భవనంలోని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబును కలిసి సమస్యను వివరించారు. సుమారు 100కుటుంబాలు రాచవారిపాలెం మాదిగపల్లె, ప్రత్యేకంగా గుండ్లకమ్మ నది పరివాహంలో నివసిస్తున్నారని, భారీ వర్షాలు వచ్చిన ప్రతిసారి, నది ఉప్పొంగి మాదిగ పల్లె మీదికి నీరు ప్రవహించి, ప్రతిసారి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం సంభవిస్తూ, తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, మాదిగ పల్లె కాలనీవాసుల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించేలా చేయాలని, అదేవిధంగా ఆ 100 కుటుంబాలకు మెరక ప్రాంతంలో, ప్రత్యేకంగా ప్రభుత్వం ఇళ్ల స్థలాలను ఇచ్చి, ప్రత్యేక కాలనీని ఏర్పాటు చేయాలని, కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్, డిఆర్ఓ బి.సిహెచ్. ఓబులేష్‌కు ఈ సమస్యపై పూర్తిస్థాయి వివరాలను తెలుసుకొని, ఆ గ్రామాన్ని జిల్లా కలెక్టరే స్వయంగా సందర్శించే లాగా, ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఎంఎస్‌పిఎస్ ఆధ్వర్యంలో ఒంగోలు మంగమూరు రోడ్‌లో గల స్థానిక ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్‌ను కలిసి, ఆ



కాలనీవాసుల సమస్యలను సుజన్ వివరించారు. తక్షణమే స్పందించిన విజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్‌తో పాటుగా నేను కూడా ఆ కాలనీని సందర్శించి మాదిగపల్లె వాసులకు, శాశ్వత పరిష్కారాన్ని చూపేందుకు చర్యలు చేపడతామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ పి.ఎస్ ప్రతినిధులు కొలకలూరి విజయ్ కుమార్, పట్రా బంగారం, దూళ్ల అప్పారావు, దుడ్డువినోద్, కాలనీవాసులు కూచిపూడి నాగభూషణం, కూచిపూడి డేవిడ్, లింగయ్య, మరియమ్మ, సుబ్బాయమ్మ, రాయపాటి మణి పాల్గొన్నారు.

## వైభవంగా వింజం మనోజ్, నాగజ్యోష్ణ వివాహ మహోత్సవం



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వింజం మల్లికార్జున-విజయలక్ష్మి దంపతుల కుమారుడు మనోజ్, గుంటూరుకు చెందిన చిట్టే పెద్ద సుబ్బారావు(లేటు), సరస్వతి దంపతుల కుమార్తె నాగజోష్ణ వివాహ మహోత్సవం శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా వివాహం చేసుకున్నారు. సాయంత్రం ప్రారంభమైన పెళ్లి సంబరాలు అర్ధరాత్రి వరకు ఉత్సాహంగా కొనసాగాయి. అద్భుతంగా అలంకరించిన మండపం, సాంప్రదాయ బద్ధంగా నడిచిన పూజా కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. వధూవరులకు బంధుమిత్రులు, స్నేహితులు, రాజకీయ నాయకులు, గ్రామ ప్రముఖులు ఆశీర్వచనాలు అందజేశారు. నూతన వధూవరులకు అందరూ ఆశీర్వదిస్తూ సుఖసంతోషాలతో జీవిత యాత్ర సాగాలి అంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, సయ్యద్ అమీర్‌బాబు, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ గుంటుపల్లి శ్రీనివాసులు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్,) ఉప్పుగండ్ల రమేష్, వింజం కొండయ్య, కల్లూరి తిరుపతయ్య, కొంపల్లి రాజేంద్ర, పిరికిటి వెంకటనారాయణ, అబ్బూరి శేషయ్య, గుర్రం నాగేశ్వరరావు, మిరియం వెంకటనారాయణ, బ్రహ్మానందం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ప్రజల క్షేమమే చంద్రబాబు ధ్యేయం:సర్పంచ్



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజల క్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ద్యేయమని ముండ్లమూరు గ్రామ సర్పంచ్ మేదరమెట్ల నారాయణమ్మ అన్నారు. వరద బాధితులకు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అండగా నిలిచిందని, డాక్టర్ లక్ష్మి చేపట్టిన ముందస్తు చర్యలతో నష్ట నివారణ తగ్గిందని గ్రామ సర్పంచ్ మెదరమెట్ల నారాయణమ్మ అన్నారు. ముండ్లమూరులోని చౌక దుకాణం వద్ద తహసిల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ అధ్యక్షతన శుక్రవారం వరద బాధితులకు నిత్యవసర వస్తువులు, నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 11 కుటుంబాలకు 28 వేల నగదు, నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్వేయర్ నాగజ్యోతి, వీఆర్ఏ నాగార్జున రెడ్డి, రేషన్ డీలర్ వీరపనేని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్‌తో కదిలిన వగ్గంపల్లి

### - పంచాయతీ, వైద్యశాఖ సంయుక్తంగా చైతన్యం



పామూరు, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ ప్రభావంతో గ్రామాలు అతలాకుతలం అయిన నేపథ్యంలో వ్యాధులు వ్యాపించకుండా ఉండేందుకు వగ్గంపల్లి గ్రామపంచాయతీ,వైద్యశాఖ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం విస్తృత శానిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ములుగు నీరు తొలగించడం, బ్లీచింగ్ పొడి చల్లడం, డ్రైనేజీలను శుభ్రపరచడం, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపట్టారు. వగ్గంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు నరసరాజు, సిబ్బంది విద్యార్థులకు ఆరోగ్య సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇండ్ల హరి నారాయణ, ఆరోగ్య విస్తరణాధికారి యన్. బ్రహ్మానందం, సబ్ యూనిట్ ఆఫీసర్ రామాంజనేయులు, హెల్త్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం, ఏఎన్ఎమ్ షేక్.మున్నీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేడు కమిషనర్‌కు సిఎం చేతుల మీదుగా సన్మానం

### మొంథా తుఫాన్‌లో సమర్థవంతంగా పని చేసినందుకు గాను అవార్డు ఇవ్వనున్న ప్రభుత్వం

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కోడూరు వెంకటేశ్వరరావుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదగా శనివారం సన్మానం జరగనుంది. ఇటీవల వచ్చిన మొంథా తుఫానును ఎదుర్కొనేందుకు ఒంగోలు నగరంలో సమర్థవంతంగా పనిచేసినందుకుగాను కమిషనర్ కు ఈ సన్మానం దక్కనుంది. తుఫాన్ కారణంగా ఒంగోలు నగరంలోని అనేక కాలనీలు నీట మునిగిన నేపథ్యంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ,కలెక్టర్ పి రాజబాబు ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ యంత్రాంగం మొత్తం అప్రమత్తమై నగరంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంది. కమిషనర్ వెంకటేశ్వరరావు సారథ్యంలో కార్పొరేషన్ మొత్తం యంత్రాంగం రాత్రింబవళ్లు కష్టపడి పని చేశారు. వీరి కృషిని గుర్తించిన ప్రభుత్వం కమీషనర్ ను సన్మానించాలని నిర్ణయించుకుంది. ఈ మేరకు కమిషనర్ వెంకటేశ్వరరావుకు శుక్రవారం ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఆహ్వానం అందింది. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం కమిషనర్‌ను ముఖ్యమంత్రి సన్మానించి, అవార్డును అందించనున్నారు. ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా వెంకటేశ్వరరావు బాధ్యతలు చేపట్టిన తర్వాత ముఖ్య మంత్రి చేతుల మీదుగా సన్మానం, అవార్డును స్వీకరించడం ఇది రెండోసారి. గతంలో ఒంగోలు నగరంలో ఈ వేస్ట్ వ్యర్థాల సేకరణలో రాష్ట్రంలో ఒంగోలు నగరపాలక సంస్థ మొదటి స్థానంలో నిలిచినందుకుగాను కమిషనర్‌ను ముఖ్య మంత్రి సన్మానించి అవార్డు ఇచ్చారు. ఇప్పుడు రెండోసారి అవార్డు ఇవ్వను న్నారు. కమిషనర్‌కు అవార్డు రావడం పట్ల కార్పొరేషన్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు వెంకటాపురం కాంప్లెక్స్ నందు పనిచేస్తూ సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలైన ఈస్ట్ వెంకటా పురం తెలుగు పండిట్ గుర్రం మల్లికార్జున రావు , వాకిచర్ల చక్రధారి సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులుని క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులందరూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో కాంప్లెక్స్ చైర్మన్ కొల్లు ప్రకాష్, ముఖ్య అతిధులుగా వచ్చిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బండి వెలిగండ్ల ప్రధానోపాధ్యాయులు జాన్ వెస్లీ క్లస్టర్‌పరిధిలోని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.



## ఎమ్మెల్యే బిఎన్‌కు సత్కారం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్.విజయ్‌కుమార్ కార్యాలయంలో శుక్రవారం సంతనూతలపాడు నియోజకవర్గ టిడిపి లీగల్ సెల్ నూతన అధ్యక్షులు మంగల పూడి ఆదిత్య మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్‌ను కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, టిడిపి నాయకులు మద్దిరాల సుబ్బారావు, పాస్టర్ మంగల పూడి ఆర్డర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## దోస్తీ ఫౌండేషన్ నిరుపేద కుటుంబాలకు ఆర్థిక చేయూత



ఒంగోలు, మేజర్‌న్యూస్: దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో ఒంగోలు శివారు ప్రాంతం చెరువుకొమ్ము పాలెం అంబేద్కర్ నగర్ కాలనిలో మొంతా తూఫాన్ వల్ల గత వారం రోజుల నుంచి భారీ వర్షాలు కారణంగా కాలనీ నీళ్లు చేరి 70 కుటుంబాలు తినడానికి తిండి లేక తాగడానికి నీళ్లు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో ఆ కుటుంబాలకు బియ్యం, పండ్లు ఇవ్వడం జరిగింది. మహబూబ్ మాట్లాడుతూ ఇలాంటి నిరుపేద కుటుంబాలకు మా దోస్తీ ఫౌండేషన్ తరుపున ఎప్పుడు కూడా మా సహాయసహకారాలు అందిస్తామని తెలిపారు. అలాగే పెద్ద మనసు తో ఎవరైనా సహాయం చెయ్యదలచ్చిన వారు మా దోస్తీ ఫౌండేషన్ సంప్రదిస్తే మేము వారికి సహాయం చెయ్యడానికి మేము ఎప్పుడు అందుబాటులో ఉంటామని తెలిపారు. మాసెల్ నెంబర్ 8886558999ను సంప్రదించాలన్నారు. ఈ సేవ కార్యక్రమంలో షేక్ సర్దార్ బాషా, దన్నావరపు మస్తాన్ రావు, జడ శ్రీనివాస రావు, బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

చీమకుర్తి, మేజరన్యూస్: చేపల చెరువు అనుమతి లేకుండా నివాసల ప్రక్కనే పెంచు తున్న ఎందుకు తొలగించలేదని 20వ వార్డ్ కౌన్సిలర్ గంగిరెడ్డి ఇందిరా అధికారులను నిలదీశారు. శుక్రవారం చీమకుర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జి. రాజ్యలక్ష్మి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో 20వ వార్డ్ కౌన్సిలర్ గంగిరెడ్డి ఇందిర మాట్లాడుతూ చాకలి కుంటలో అక్రమంగా చే పలు పెంచుతూ, చెరువులో వ్యర్థాలు వేయటం వల్ల దుర్వాసనతో వ్యాధులు ప్రబలుతున్నాయని, ఎవరు అనుమతులు ఇచ్చారని మీకు వాటా ఏమైనా ఉందా అంటూ మున్సిపల్ అధికారులను నిలదీశారు. చీమకుర్తి పురపాలక పరిధిలో రూ 4.50 కోట్లతో అభివృద్ధి పనులకు ఏకగ్రీవంగా కౌన్సిల్ ఆమోదం తెలిపారు. డిఎంఎఫ్ (డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్) నుంచి రూ.2.50 కోట్లు, 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.2 కోట్లతో అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య, టౌన్ ప్లానింగ్ అధికారిని శారద, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.

## పంచారామక్షేత్రాల యాత్రకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**– డిపో మేనేజర్ షయనాబేగం**

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: కార్తీకమాసం సందర్భంగా పంచారమ క్షేత్రాల దర్శనానికి నవంబర్ రెండవతేది కనిగిరి ఆర్టీసీడిపో నుండి సాయంత్రం 8గంటలకు అల్ట్రాడీలక్స్ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపోమేనేజర్ షయనాబేగం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డిపోమేనేజర్ మాట్లాడుతూ పంచారామక్షేత్రాల యాత్రకు ఒక్కొక్కరికి టికెట్ ధర రూ.2వేలు మాత్రమేనని ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కలదని అదేవిధంగా ఆన్లైన్ రిజర్వేషన్ కూడా కల్పించినట్లు పంచారామ క్షేత్రాల దర్శనం కోసం వెళ్లుభక్తులు కనిగిరి ఆర్టీసీ డిపో వారు భక్తుల సౌకర్యార్థం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా ప్రతిఆదివారం రాత్రి 8గంటలకు పంచారామ క్షేత్రాలకు బస్సు బయలు దేరునని అవసరమైన వారు 9959225701 ఫోను నెంబరును సంప్రదించగలరని డిపో మేనేజర్ షయానా బేగం తెలిపారు.



## నిత్యావసర సరుకుల పంపిణీ

పామూరు, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ బీభత్సంతో కష్టాల్లో పడిన గ్రామీణులకు ఆదరణగా ప్రభుత్వం నిలిచిందని కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని దూబగుంట ప్రభుత్వ పాఠశాలలో వర్షం తాకడికి ఆశ్రమంలో ఆశ్రమం తీసుకున్న నిర్వాసితులకు ప్రభుత్వం పంపిణీ చేసిన సహాయాన్ని టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు దయండే శివశంకర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం ఎప్పుడూ పక్కనే ఉంటుందన్నారు. తహసిల్దార్ రామచంద్రుని వాసుదేవరావు నాయకత్వంలో నిర్వహించిన పంపిణీ కార్యక్రమంలో 116 కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 1000 నుంచి రూ. 3000 వరకు నగదు సాయం, 25 కిలోల బియ్యం, చక్కెర, కందిపప్పు, ఆయిల్, ఆలుగడ్డలు, ఉల్లిపాయలు వంటి నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు దయండే శివశంకర్, టిడిపి పట్టణ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ బాబు, వీఆర్వో వెంకటస్వామి, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కందుల శ్రీనివాసులు రెడ్డి, గ్రామ టిడిపి నేతలు ఉడుముల ప్రభాకర్ రెడ్డి, జాజం నాగేశ్వరరావు, చెరుకూరి రమణయ్య, గాయకవాడ వెంకటేశ్వర్లు, దానయ్య, శివరామయ్య, గురవయ్య పాల్గొన్నారు.

## మోషేకి కటికల ఘన నివాళి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గుడిపాటి పల్లి గ్రామపంచాయతీ ఏడవ వార్డు సభ్యులు కాకర్ల మోషే అకాల మరణం చెందడం జరిగింది. వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం వార్డు సభ్యులు మోషే పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం, పంచాయతీ కార్యదర్శి నాసర్ వలి, వెటర్నరీ సభ్యులు వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు కటికల అశోక్, గోనా వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# కారంచేడు రహదారిలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆటోను ఢీ కొట్టిన లారీ
- భార్యభర్తలు ఇద్దరు మృతి
- ఐదుగురికి గాయాలు
- కారంచేడు రహదారిలో గ్యాస్ గూడెం వద్ద ఘటన
- దంపతులిద్దరు ఉప్పుటూరు గ్రామవాసులు







**సూర్యప్రతినిధి బాపట్ల**

కారంచేడు రహదారిలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రయాణికులను ఎక్కించుకొని ప్రయాణిస్తున్న ఆటోను నిండు లోడుతో వేలుతున్న లారీ ఢీకొట్టడంతో భార్యా భర్తలు ఇద్దరు మృతి చెందారు. ఈ విషాద ఘటన చీరాల కారంచేడు రహదారిలోని గ్యాస్ గూడెం వద్ద శుక్రవారం జరిగింది. అందిన వివరాల మేరకు.. పర్చూరు మండలం ఉప్పుటూరు గ్రామానికి చెందిన కొమన బోయిన రాఘవయ్య (70),సింగమ్మ (65) దంపతులు ఇద్దరు, నట్టల భార్గవి,సిద్ధ బత్తుని మహేష్,సిద్దబత్తుని సుహాన్,ఎస్ కే నాగూర్ వలి ఆరుగురు ప్రయాణికులు ఆటో డ్రైవర్ శివకుమార్ అనే వ్యక్తి ఆటోలో పర్చూరు నుండి చీరాలకు ప్రయాణిస్తున్నారు. అయితే మార్గం మధ్యలోనే కారంచేడు గ్యాస్ గోడౌన్ సమీపంలో ఉన్న ప్రమాదకరపు వద్ద చీరాల నుండి పర్చూరు వైపుకు బస్తాలతో నిండు లోడుతో వెళ్తున్న లారీ ప్రమాదవశాత్తు ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న సింగమ్మ, అపస్మారక స్థితిలోకి చేరుకొని హాస్పటల్ కు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందింది. కాగా ఆ పాటకి పరిస్థితి విషమంగా ఉన్న భర్త రాఘవయ్య చికిత్స పొందుతూ హాస్పటల్లో మృతి చెందారు. ఆటోలో నడుపుతున్న డ్రైవర్ శివకుమార్ తోపాటు ప్రయాణికులు నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆటో డ్రైవర్ శివకుమార్ కు తీవ్ర గాయాలై పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. కాగా ప్రయాణికులలో ఐదు సంవత్సరాల బాలుడు సిద్ధ బత్తుని సుహాన్ మెఖం కు తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులకు ఏరియా వైద్యశాలలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఘటనలో మరణించిన దంపతులు రాఘవయ్య, సింగమ్మ మృతదేహాలను పోస్టుమార్టం గదికి తరలించారు. సమాచారం అందుకున్న కారంచేడు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇది ఇలా ఉండగా పర్చూరు మండలం ఉప్పుటూరు గ్రామానికి చెంది ప్రమాద ఘటనలో మృతిచెందిన రాఘవయ్య, సింగమ్మ దంపతుల ఇద్దరికీ ముగ్గురు కుమారులు. గతంలో ఇద్దరు కుమారులు అదే రోడ్డు మార్గంలో ప్రయాణిస్తూ రోడ్డు ప్రమాదాలకు గురై మరణించారు. అయితే ఇప్పుడు అదే మార్గంలో తల్లిదండ్రులు కూడా మృతుడికి చేరడంతో ఆ కుటుంబంలో ఒక్కరి మినహా మిగిలిన అందరూ రోడ్డు ప్రమాదాల బారిన పడి చనిపోయారు. దీంతో వారి కుటుంబాన్ని ప్రమాదం మృత్యువుల వెంటాడుతూ ఉందని బాధితు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతూ బోరున విలపించారు. ప్రమాదకరంగా ఉన్న మలుపు వద్ద రహదారి, సంబంధిత అధికారులు ముందస్తు హెచ్చరిక బోర్డులు, జాగ్రత్తలు, ప్రమాద నివారణ చర్యలు తీసుకోకపోవడంతోనే తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతూ అనేకమంది మృతికి కారణం అవుతున్నారని అధికారుల తీరుపై ప్రజలు మండిపడుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అయితే అధికారులలో ఇప్పటికైనా చలనం వస్తుందా? లేక నిర్లక్ష్యంగా సదా మామూలే అన్న పరిపాటగా వదిలేస్తారా? అనేది వేచి చూడాలి.

# ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసిన గొర్రెల పెంపకం దారులు



గిద్దలూరు మేజర్‌న్యూస్: తుఫానులో గొర్రెల చనిపోయి నష్టపోయిన పెంపకం దారుల కుటుంబాలను ఆదుకోవాలి చనిపోయిన ప్రతి జీవానికి 10,000 నష్టపరిహారం అందించాలని ఏపీ గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం ప్రకాశం జిల్లా కార్యదర్శి తోట తిరుపతరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంతన్ తుఫాన్ లో గొర్రెల చనిపోయి నష్టపోయిన బాధితులను ఏపీ గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం గిద్దలూరు నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు గ్రామాన్ని సందర్శించి బాధితులను కలిసి వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం స్థానిక ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. 28వ తేదీన మందాన్ తుఫాన్ లో గిద్దలూరు మండలం కృష్ణం శెట్టిపల్లె గ్రామానికి సంబంధించిన పాలకేటిఈశ్వరరావు , అన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి అనే గొర్రెల రైతులు కు సంబంధించిన గొర్రెలు మేత నిమిత్తం కొండకు పోయి తిరిగి వస్తున్న సందర్భంలో సకిలేరు వాగు ఉదృతంగా రావడంతో 30 గొర్రెలు కొట్టుకుపోయి చనిపోవడం జరిగింది .18 జీవాల బాడీలు గుర్తించారు మరో 12 జీవాలు నీళ్ల ఉధృతిలో కొట్టుకుపోయి కనబడలేదు వీటి నష్టం సుమారు నాలుగు లక్షల రూపాయలు ఉంటుంది. బాధితులు ఆర్థికంగా వెనుకబడిన చిన్న, సన్న కారు పేద రైతులు అధిక వడ్డీలకు అప్పులు చేసి గొర్రెల కొనుగోలు చేసి వృత్తి చేస్తున్నారు తుఫాను వల్ల ఈ ఘోరమైన సంఘటన జరగడంతో అప్పులు పాలు అయ్యామని దిక్కుతో చను స్థితిలో ఆందోళనలతో ఉన్నారు .అధికారులు 18 జీవాల ను మాత్రమే నమోదు చేయడం జరిగింది. కనపడని 12 జీవాలను కూడా బాధితుల వాంగ్మూలం నమోదు చేసుకొని నష్టపరిహారం జాబితాలో పొందుపరచాలని కోరడం జరిగింది. అలాగే చనిపోయిన ప్రతి జీవానికి పదివేల రూపాయలు నష్టపరిహారం అందించి కాపర్ల కుటుంబాలను ఆదుకోవాలని ఏపీ గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ప్రకాశం జిల్లా కమిటీ తరపున రాష్ట్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు టీ ,ఆవులయ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు రామరాజు, అల్లం రంగస్వామి, బండి నరసింహా పి,ఈశ్వరరావు ఏ,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బొడ్డు రామరాజు జిల్లా ఉపాధ్యక్షులు. ఏపీ గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం. గిద్దలూరు.

# చైర్మన్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని కౌన్సిలర్ల ఆరోపణ




చీరాల, మేజర్‌న్యూస్: చీరాల, మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం జరగవలసిన కౌన్సిల్ అత్యవసర సమావేశం వాయిదా పడింది. 11:00 గంటలకు కౌన్సిల్ సభ్యులు అందరూ కౌన్సిల్ సమావేశం కు హాజరు కావలసి ఉండగా ఆరుగురు కౌన్సిలర్లు సమావేశహాలు వద్దకు చేరుకున్నప్పటికీ అందులో ముగ్గురు మాత్రమే అధికారికంగా సంతకాలు చేయడం జరిగింది. దీంతో కౌన్సిల్ సమావేశానికి హాజరు కావలసిన 32 మంది కౌన్సిలర్లలో ముగ్గురు మాత్రమే అధికారికంగా హాజరు కావడంతో కోరం లేక అత్యవసర సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు ప్రకటించారు. దీంతో అజెండాలోని చర్చ జరగాల్సిన 66 అంశాలు మొత్తం వాయిదా పడ్డాయి. అయితే కౌన్సిలర్లు సల్లూరి సత్యానందం, గుంటూరు ప్రభాకర్ రావు లు మీడియాతో మాట్లాడారు. తుఫాను ప్రభావంతో వార్డుల్లో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవటం జరిగిందని వాటిపై చర్చించేందుకు కౌన్సిల్ సమావేశానికి వస్తే చైర్మన్ ఏకపక్ష ధోరణి వల్ల అసహనంతో కౌన్సిలర్లు ఎవరు హాజరు కాలేదని అన్నారు. కారణం ఏంటని కౌన్సిలర్లతో ఫోన్లో సంభాషిస్తే చైర్మన్ పై అసహన వ్యక్తం చేస్తూ తమ వార్డుల్లో పనుల విషయంలో చైర్మన్ పక్షపాత ధోరణిగా వ్యవహరిస్తున్నారని అందుకే తాము కౌన్సిల్ సమావేశానికి రావడం లేదని వారు తెలిపినట్లు మీడియాకు చెప్పారు. తుఫాను సమయంలో వార్డుల్లో పలు సమస్యలను చైర్మన్ దృష్టికి తెచ్చినప్పటికీ వాటిని పరిష్కరించకుండా ఉద్యోగులను కూడా సహకరించకుండా ఉద్దేశపూర్వకంగా నియంత ధోరణిగా వ్యవహరించారని ఆరోపించారు. అభివృద్ధి చేస్తారనే ఆలోచనతో తామంతా ఓటేసి చైర్మన్ ని ఎన్నుకుంటే తాను పదవి పొందిన తర్వాత సమస్యలను పట్టించుకోవటం లేదన్నారు. కావునచీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య చొరవ చూపితేనే పట్టణ అభివృద్ధి జరుగుతుందని కౌన్సిల్ మీటింగు జరిపే పరిస్థితి కూడా మున్సిపాలిటీలో లేదంటే కూటమి కౌన్సిలర్లకు కూడా చైర్మన్ పై ఏ స్థాయిలో అసంతృప్తితో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు అన్నారు. కాబట్టి ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి పెట్టి కౌన్సిలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నామన్నారు.